Information and
Hyd. A.P.

స్థాపితం 1926

The Largest Circulated Teugu Daily from the Capital

రిజిస్టర్ నెం. 62

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	"	14-00
3 నెలలకు	"	7-00
విడిగా	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	"

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు

10024

సంపుటి 17 సంచిక 165 • హైదరాబాదు 22—6—1964 సోమవారం • 4 పేజీలు 7 పైసలు

సర్దార్ కైరాన్ పైపదవీదుర్వినియోగ వేదం ధ్రువీకరణ

తాత్కాలిక ముఖ్యమంత్రిగా డా॥ భార్గవ

మోహన్‌లాల్‌ను మినహాయించి మిగతా మంత్రులతో నూత్న ప్రభుత్వం

ఛండీగర్, జూన్ 21

ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ నాయకత్వాన ఏడురోజుల క్రితం నెలకొల్పబడిన పంజాబ్ అపద్ధర్మ మంత్రివర్గము నేటి సాయంత్రం రాజీనామా ఇచ్చినది. కైరాన్ రాజీనామాను పంజాబ్ గవర్నరు ఆమోదించారు. మంత్రివర్గంలో సీనియరు సభ్యుడైన డా॥ గోపీచంద్ భార్గవా నాయకత్వాన కొత్త అపద్ధర్మ మంత్రిమండలిచేత పంజాబ్ గవర్నరు శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రాహీం వెంటనే రాజభవన్‌లో ప్రమాణస్వీకారం చేయించారు.

పదవీవిరమణ చేస్తున్న అపద్ధర్మ ప్రభుత్వంలోని ముగ్గురు మంత్రులు డా॥ భార్గవాతోపాటు ప్రమాణస్వీకారము చేశారు. మిగతావారు నగరంలో లేనందున తర్వాత ప్రమాణ స్వీకారం కానిస్తారు. ఈ ప్రమాణ స్వీకారానికి కైరాన్ కూడ హాజరైనారు.

డా॥ గోపీచంద్ భార్గవా దేశ విభజన సమయమునుండి 1961 వరకు పంజాబ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. అప్పుడు పంజాబ్‌లో రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టబడింది.

వైదొలగిన మంత్రి వర్గంలోని చీఫ్ పార్లమెంటరీ కార్యదర్శి గులాబ్‌సింగ్‌చే నూతన ముఖ్యమంత్రి శ్రీ భార్గవా ప్రమాణ స్వీకారం చేయించారు.

అజ్మీర్‌సింగ్‌చే కూడా తరువాత గవర్నరు ప్రమాణస్వీకారం చేయించారు.

డా॥ భార్గవా ప్రమాణస్వీకారానంతరం విలేఖరులతో ముచ్చటిస్తూ తాను అపద్ధర్మ ప్రభుత్వపు తాత్కాలిక ముఖ్యమంత్రిగా నూతన నాయకుని ఎన్నికవరకూ వ్యవహరిస్తానని తెలిపారు. ఢిల్లీలో దాస్‌కమిషన్ నివేదిక విడుదల కావడం ఇక్కడ కైరాన్ రాజీనామాచేయడం ఒకసారిజరిగాయి. అంతకు పూర్వం కైరాన్ నివేదికను బాగా అధ్యయనంచేశారట.

పంజాబ్ హోంమంత్రి కైరాన్‌కు అప్పుడునగ శ్రీ మోహన్‌లాల్‌ను కూడా మంత్రిపదవినుండి తైదొలగించినట్లు తాజాగావార్త మానం ఢిల్లీకి అందింది. ముందుప్రమాణ స్వీకారం చేసినా రాత్రికి ఆతడు రాజీనామా పంపగా గవర్నర్ ఆమోదించారు.

తాను స్వచ్ఛందంగానే రాజీనామా చేశానని తన ప్రతికక్షులు ఏమన్నప్పటికి ఇప్పుడు తన భారం తీరిందనీ ఇక ప్రజాసేవకై అధిక సమయం వినియోగిస్తాననీ కైరాన్ విలేఖరులకుచెప్పారు.

పదవీ విరమణచేసిన పాత మంత్రి వర్గంలోని సభ్యులందరూ-ఒక్క కైరాన్ తప్ప- నూత్నమంత్రి మండలిలో వుంటారనీ, దాస్‌కమీషన్ నివేదికను ఇప్పుడే విడుదలచేయడంవల్ల అరిపోర్టులో మోహన్‌లాల్ పేరు పేర్కొనబడినట్టి విషయము గవర్నకు తెలియని కారణంగాఆయన ప్రస్తుత మంత్రివర్గంలో కొనసాగుతున్నారనీ కేంద్ర హోం మంత్రి శ్రీనందా తొలుతఈరాత్రి విలేఖరులకు చెప్పారు. కైరాన్‌కు శాశ్వతవారసుని నియామకాన్ని గురించిన ప్రశ్నలను శ్రీనందా దాటవేశారు.

దాస్‌కమీషను నివేదిక విడుదలతో హోంమంత్రిత్వశాఖపై ఉండినభారం తొలగించబడినదని" ఆయనఅన్నారు

"అవినీతి నిర్మూలనకై నేనుచేపట్టిన కృషిలో ఒక్కభాగం కనీసం పంజాబు రాష్ట్రానికి సంబంధించినంతవరకయినా ఇప్పుడు పూర్తిఅయినదని శ్రీనందా అన్నారు. దాస్‌కమీషను నివేదికను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత ఎట్టి చర్యగైకొనాలో తేల్చి దాన్ని అనుసరించనున్నట్టు శ్రీనందా చెప్పారు.

దాస్ కమీషన్ నివేదికలో శ్రీ మోహన్‌లాల్ పేరుమాత్రమే కాకుండా పంజాబ్‌కు చెందిన ఇరువురు మాజీ మంత్రులు సురాజ్‌మల్, నిరంజన్‌సింగ్ పేర్లుకూడా ఉన్నాయని కేంద్ర హోం కార్యదర్శి శ్రీ శ్వనాథన్ విలేఖరులకు తెలియజేశారు.

కైరాన్ వారసుని ఎంపిక:

పంజాబ్ లెజిస్లేచర్ పార్టీ నాయకునిగా శ్రీప్రతాప్‌సింగ్ కైరాన్‌కు వారసుని ఎంపికవిషయమై ఇరువురు ఎట్టినిర్ణయానికి రాలేదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడిక్కడ ప్రకటించారు.

ఈవిషయమై భారత ప్రధాని శ్రీ లాల్‌బహద్దూర్ శాస్త్రి, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నిన్నరాత్రి ఒక గంటసేపు సమావేశమై చర్చలు జరిపారు. కామరాజ్‌తో చర్చలుజరిపే ముందు సర్దార్ స్వర్ణసింగ్‌తో శాస్త్రి 45 నిమిషాలపాటు చర్చలుజరిపారు. పంజాబ్ లెజిస్లేచర్ పార్టీనాయకత్వానికి ఆయన అభ్యర్థిత్వంపట్ల సుముఖతఉండడమేకాక, కాంగ్రెసు వర్గాలుగట్టిగా ప్రయత్నిస్తున్నాయి కూడా.

కైరాన్ వ్యతిరేక గ్రూపునాయకుడు శ్రీదర్యాసింగ్ స్వర్ణసింగ్‌ను కిల్చుకొని దాదాపు అరగంట సేపు చర్చలు జరిపారు.

త్వరలో నేరవీంద్రభారతి ఏర్‌కండిషనింగ్

మూడులక్షలవ్యయంతో పథకం అమలుకాగలదని డా॥ చెన్నారెడ్డి

[మా విలేఖరి]

హైదరాబాద్, జూన్ 29

మూడులక్షలు వ్యయంచేసి త్వరలోనే రవీంద్రభారతి థియేటర్‌ను ఏర్‌కండిషన్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వము తలపెట్టినట్లు నేడు రాష్ట్రీయ మంత్రి రవీంద్రభారతి నిర్వాహక మండలి అధ్యక్షుడునగు డా॥ చెన్నారెడ్డి తెలియజేశారు. అప్పుడు థియేటర్ అద్దెకూడా పెంచబడగలదని ఆయన సూచించారు. రవీంద్రభారతి తరపున ఒక శాశ్వతస్థాయి ప్రదర్శక బృందాన్ని తయారుచేయాలన్న పథకం కూడా ఒక ఏడాదిముందు ప్రభుత్వాలోచనలో ఉన్నట్లు డా॥ చెన్నారెడ్డి పేర్కొన్నారు.

నేటిసాయింత్రం రవీంద్రభారతిలో త్రివేణీ కళాసమితిని ప్రారంభిస్తూ డా॥ చెన్నారెడ్డి రవీంద్రభారతి ఒక ఉదాత్త ఉన్నతస్థాయి ప్రదర్శనలకు కార్యక్రమాలకు వినియోగంకావాలనీ ఈవాడు తీరికలేనంతగా ప్రతి కార్యక్రమానికీ రవీంద్ర భారతిని వాడుకచేస్తున్నారనీ నగరంలోఉన్న ఇతర మందిరాలను కూడా సంస్థల వారు వినియోగించుకోడం సమంజసమనీ ప్రస్తావించారు.

బ్రహ్మపుత్ర వరదలు

నీటిమట్టం ప్రమాదస్థాయిని దాటిన స్థితి

గౌహతి, జూన్ 21

గౌహతి సమీపానగల బ్రహ్మపుత్రి నీటిస్థాయి ప్రమాదాన్ని సూచించే మార్కును అతిక్రమించినది. ఈప్రమాద మార్కుది 160 అడుగుల ఎత్తునగలదు. నేటి మధ్యాహ్నం రెండు అంగుళాల మేరకు నీటిస్థాయి దాటినది. పెక్కు గ్రామాలు మునిగిపోయినట్లు తెలుస్తున్నది.

"భస్మగీతిక"

ఇన్నాళ్ళ జ్వాలా కీలను, నేనిప్పుకు నివురైతిని
విన్నారా, నా భస్మగీతి - ఏమని వినిపించును -
నను చేర్చుకు నియత్వధాకికి, ఈ రెక్కల వెలిబాడిద విహరించును
కనిపించని ఆ యెత్తునుండి భారత సమగ్ర హృదయసీమ వ్యాపించును

అనుపమానముగ నావరించుకొని అవగు తరమై పలుకరించు:
"కనుగొంటివె, ననుతల్లీ! ఇపుడీ పాంచభౌతి కాకృతి
జ్వాలగ గుర్తించినట్టు లీవునా భస్మమూర్తి నిగుర్తించితె
నీలో వాడనె అవుడైనను నిపుడైనను నీకే అంకితమైతిని"

మాతృ భారతి వాత్సల్యవరిష్వంగంలో అప్పుడు వినిపించును:
"అతి పడకు విశ్రాంతిని, నాతండ్రీ! జవహర్‌లాల్! ఆమోదించను,
మృత్యుతీరం చేరుకోను నా అనుమతియును లేదు నీకు
అత్యంత మ్లానాంతమవు, నివురవయ్యు, మొగ్గగులాబులను
నాకు తెలుసు - నీ జీవిత శాశ్వత పద్మం నాలోనే విరియును"

అగాధ మహోదధి లాలించిన వినీలోర్మిక వలెను
అజేయమైన నేను, మౌనం రూపుగొన్న గౌర భస్మమైతిని
ఒక పిడికెడు గైకొనుండు! త్రివేణీ తీరాన నిలిచి విడువుడు
ఇక శాశ్వత పవిత్రతగంగా లహరులనూగుచు ఇదే మహా ప్రస్థానం
అనంత సముద్రమ్ము తరించి విశ్వజలరాశుల చేరు ప్రయాణం

నిఖిల జగజ్జనాళి భావాలను నాతో కొంపోదును
నివురయ్యును స్నిగ్ధ కాంతి కామి! విశమించవేమని యందురు
భస్మకిరీటధారిణి అచలదూర్మిక ఘోషించును:" లెండు, కలియుకొల్లరు"
మరియొక తరగవచ్చి కౌగిలించు, ప్రహృష్టమ్మై ఆ ఊర్మిక కదలిపోవు
మరి కదలిపోవు మునుముందుకు సంఘర్షణల జగత్తీరానికి
ఒకేఘోష, కాంతికి నై ప్రేమకునై, ఒకే పిలుపు ఎల్లెడ నినదించును

(సోవియట్ రష్యాలోని బుర్యేనియన్ రిపబ్లిక్‌కుచెందిన మహాకవి మిర్జుజాకెంపే అను కవయిత్రి "జవహర్‌లాల్ నెహ్రూ చితాభస్మం" అను శీర్షికతో స్వర్గీయ నెహ్రూకు సమర్పించిన కవితాంజలి ఇది. ఈరచనకుకవయిత్రి తాపించిన ఆంగ్లానువాదంనిన్నమాస్కోలోవిడుదలైంది)

విజయవాడ పరిస్థితి:

శాస్త్రికి కె.ఎల్. రావు నివేదన

న్యూఢిల్లీ, జూన్ 21

ఇటీవల విజయవాడలో సంభవించిన అగ్ని ప్రమాదాల కారణంగాఉత్పన్నమైన పరిస్థితిని భారత ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహద్దూర్ శాస్త్రికి కేంద్ర విద్యుచ్ఛక్తి నీటిపారుదల శాఖామంత్రి డా॥ కె. ఎల్. రావు నిన్న నివేదించారు. పరిస్థితి పరిశీలించడానికయి శ్రీరావు వారంరోజులువిజయవాడలో పర్యటించారు.

పెక్కు ఇళ్ళు దగ్ధం కావడమేకాక ఇరవై మంది ఈ ప్రమాదాల కారణంగా నిర్వాసితులయ్యారు.

ఈ ప్రమాదాలకు కార్యులైన వారిపై గట్టి చర్యలు గైకొనవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని హోంమంత్రిత్వశాఖ కోరినట్లు తెలుస్తున్నది.

విజయవాడ అగ్ని ప్రమాద బాధితులకు విరాళం

ఈమధ్య విజయవాడలో జరిగిన అగ్ని ప్రమాదాలవల్ల నష్టపడిన 2వేల కుటుంబాల సహాయార్థమై ఆక్స్‌ఫోర్డు కమిటీ 5వేల పౌండ్ల విరాళమిచ్చింది. కార్యదర్శి కురిలీఫ్ సర్వినెన్ ద్వారా ఈ ద్రవ్యం వినియోగించబడుతుంది.

దాస్‌కమిషన్‌నివేదిక విడుదల

"ముఖ్యమంత్రివంటివ్యక్తి చేయవలసిన పనులుకావు" అనిప్రస్తావన

న్యూఢిల్లీ, జూన్ 21

"తన పరపతిని, అధికారాన్ని ఆసరా చేసుకొని తన కుమారులు, బంధువులు లాభంచేసుకుంటున్నారని పంజాబ్ ముఖ్యమంత్రి సర్దారు ప్రతాపసింగ్ కైరాన్‌కు తెలుసు లేదా అనుమానించడానికి కావలసినంత అవకాశం ఉంది. కాబట్టి వాళ్ళు ఇతర అధికార్లు చేసిన వాటన్నింటినీ ఆతడు ఇష్టపూర్తిగా ఆమోదించినట్లే అనుకోవాలి. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్నవ్యక్తి చేయవలసిన పని కాదిది" అని దాస్‌కమిషన్ నివేదికలో పేర్కొన బడింది. ఈ సాయంత్రం కేంద్ర మంత్రి మండలి సమావేశం అనంతరం ఈనివేదిక విడుదల చేయబడింది.

ఈరాత్రి విడుదలయిన దాస్ కమిషన్ నివేదిక 513 పేజీలుంది.

దాస్‌కమిషన్ విచారించిన కేసులు చండీగఢ్‌లోని సీలం సినిమా, నందన్ సినిమా, అమృతసర్‌లోని పంజాబ్ శీతల గోదాము, రాంగఢ్ ధాన్యాలోను మధార్‌కలాన్‌లోను గల అదనపు భూముల అమ్మకం వగయిరా వ్యవహారాలకు చెందినవి. ఈ ఆస్తుల సంపాదనలో తనకింది అధికారులు తనకుమారులకు బంధువులకు తోడ్పడడానికి కైరాన్ తన అధికారాన్ని పరపతిని దుర్వినియోగపరిచినట్లు దాస్‌కమిషన్ నివేదికలో పేర్కొన బడింది. కైరాన్ ఎన్నికల ప్రచార పర్యటనకు వెళ్ళినప్పుడు 45 దినాలు ఉచితంగా అసిస్టెంట్‌సర్జన్ డా॥హరిచరణ్‌ధిల్లాన్‌ను వెంటపెట్టుకొని తిరిగి ఆతనిచే సొంతానికి పనిచేయించుకున్నాడు. ఒకరికి మార్గదర్శకంగా ఉండవలసిన ముఖ్యమంత్రి చేయవలసినపని కాదిది అని దాస్ కమిషన్ స్పష్టపరిచింది. నేషనల్ మోటార్స్, పాటియాలాలోని కాపిటల్ సినిమా, హిసార్‌లోని అలయిడ్ సినిమా, ఫరీదాబాద్‌లోని నీలంసినమా, న్యూఇండియా స్పిన్నింగ్ అండ్ వీవింగ్‌మిల్స్ వ్యవహారాలల్లో కూడా మున్ముందు తమకు ఏదైనా మేలుజరుగుతుందని భావించి అధికారులు కైరాన్ కుమారులకు, బంధువులకు తోడ్పడ్డారని నివేదికలో తెలుపబడింది. కుమారుల వ్యాపారాలతో తండ్రికి సంబంధాలేకపోయినా ముఖ్యమంత్రిగా తన్న తండ్రి పరపతిని వారు వాడుకుంటుంటే చూస్తూఊరుకోడం అనుమతించరాని విషయమని కూడా దాస్‌కమిషన్ పేర్కొన్నది. ఇంత జరుగుతున్నా ఆయనవిచారణ జరుపలేదు; ఎవరినీ హెచ్చరించలేదు. కాగా ఆమోదించి జరిపించాడనేఅర్థమౌతున్నదని కూడా పేర్కొనబడింది. చౌన్ ప్లానింగ్ పథకం కింద నిషేధించబడినప్పటికీ ఎస్. గురిందర్‌సింగ్‌కు శీతల గోదాం నిర్మాణానికి అనుమతించడం అక్రమం, చట్టవిరుద్ధం, అన్యాయం అని దాస్ కమిషన్ తెలిపింది. ఆదరాబాదరగా న్యాయాధికారి ఇతరఅధికారులనలహాలనుకూడా తోసిపుచ్చి కైరాన్ తన కుమారుని కోసం నగరప్లానింగ్‌స్కీంను తోసిపుచ్చినట్లు దాస్ కమీషన్ తేల్చింది. పంజాబ్ మంత్రి మోహన్‌లాల్ ఈ వ్యవహారాల్లో కైరాన్‌కు అప్పుడుగా పనిచేశాడు.

దాస్ కమిషన్ (భారత మాజీ న్యాయమూర్తి శ్రీసుధీరంజన్ దాస్) గతనవంబర్ 1న నియమించబడింది. 37గురు పంజాబ్ ప్రతిపక్ష ముఖ్యులు రాష్ట్రపతికి కైరాన్‌పై ఆరోపణలతో అందజేసిన మెమోరాండం ఈ నియామకానికి ఆధారం. 61 సమావేశాలుజరిపి దాస్‌కమీషన్ మే 16న పనిపూర్తి చేసింది.

శాస్త్రి, మికోయాన్ మైత్రి చర్చలు

"భారతవిదేశాంగ విధానానికి పూర్తిమద్దతు, కాశ్మీర్‌పట్ల దృక్పథంలో మార్పులేదు"

న్యూఢిల్లీ, జూన్ 21

భారతదేశం, సోవియట్ యూనియన్‌లకు పరస్పరం సంబంధంగలలావోస్ మరియు నిరాయుధీకరణవంటి అంతర్జాతీయ సమస్యలన్నింటినీ సోవియట్ తొలిడిప్యూటీ ప్రధానమంత్రి శ్రీ అనాస్టాస్ మికోయాన్, భారత ప్రధానమంత్రిలాల్‌బహద్దర్ శాస్త్రి నేడిక్కడ చర్చించినట్లు తెలుస్తున్నది. 70 నిమిషాలపాటు చర్చలు జరిపారు.

నిరాయుధీకరణకు సంబంధించిన ఎట్టి నిర్దిష్ట ప్రతిపాదనలను చర్చించలేదని భారతప్రధానమంత్రికి సన్నిహితమైన వర్గాలు పేర్కొన్నాయి.

భారత-చైనా పరిహద్దు వివాదాన్ని చర్చించలేదని ఈ వర్గాలవల్ల తెలుస్తున్నది.

రష్యా సందర్శించవలసినదిగా సోవియట్ ప్రభుత్వంనుండి శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రికి ఇదివరకే ఆహ్వానం అందినది. నేడుజరిగిన సమావేశం సందర్భముగా శ్రీ మికోయాన్ మళ్ళీ ఆహ్వానాన్ని అందజేసినట్లు తెలుస్తున్నది.

శ్రీ శాస్త్రి రష్యా ఎప్పుడు సందర్శించేది ఇంకా తేదీనిర్ణయం కాలేదు.

ప్రధానిశాస్త్రి కానుజరిపిన చర్చలు "స్నేహపూర్వకమైనవనీ, పరోక్షమైనవనీ" శ్రీ మికోయాన్ అభివర్ణిస్తూ, సోవియట్ యూనియన్ - ఇండియామధ్య పరస్పరావగాహనకు దోహదం చేస్తుదని అన్నారు.

"కాశ్మీరుకు సంబంధించి మా విధానంలోఎట్టిమార్పులేదు" అనిచర్చలఅనంతరం విలేఖరులతో మికోయాన్ చెప్పారు. అయన ఇంకాఇలాఅన్నారు: "స్నేహపూర్వముకగా చర్చించుకున్నాము. మా చర్చలపట్ల నేనుగానీ, ప్రధానమంత్రిగానీ అసంతృప్తి చెందడానికి అవకాశంలేదు.

విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖలో ఈ సమావేశము జరిగినది. ప్రధాన కార్యదర్శి శ్రీ గుండేవియా, సోవియట్ రాయబారి శ్రీ బెండిక్టోవ్, మికోయాన్ కుమారుడు సెర్గోమికోయాన్ (మికోయాన్ బృందములో సభ్యుడు) పాల్గొన్నారు. ఈ సమావేశస్థలంవద్ద మికోయాన్‌కు ప్రధాని శాస్త్రి స్వాగతం చెప్పారు. అనంతరం మికోయాన్ ఆయనల్యాదం గౌరవార్థం శ్రీశాస్త్రి రాష్ట్రపతి భవన్‌లో విందు ఏర్పాటు చేశారు. ఈ విందుకు కెబినెట్ మంత్రులు హాజరైనారు.

మికోయాన్ రెండుదినాల మంగళవారం అనంతరం ఈ రాత్రిజకార్తా వెళ్లారు. ఆర్థికమంత్రి టి.టి.కె. వీడ్కోలిచ్చారు.

(పాలుగవ పేజీ చూడుడు)

కొత్తగూడెంలో అగ్నిప్రమాదం: ఒక బాలుని మృతి

కొత్తగూడెం, జూన్ 21

కొత్తగూడెం కారీ పట్టణంలోని ప్రధాన బజారు సమీపాన నేడు సంభవించిన అగ్నిప్రమాదంలో ఒక హోటలుతోసహా 5 ఇండ్లు దగ్ధమైనవి. 12 ఏళ్ల వయస్సుగల ఒక బాలుడు మరణించాడు. ఈఅగ్నిప్రమాదానికికారణమేమిటో దర్యాప్తు జరుగుతున్నది.

రాష్ట్రంలో దుక్కఇనుము, గ్లాసు ఫ్యాక్టరీలు త్వరలో స్థాపన

1967 నాటికి ఉత్పత్తి ప్రారంభం కాగలదని పారిశ్రామికాభివృద్ధిసంస్థ అధ్యక్షుడు శ్రీభానోజీరావు వెల్లడి

హైదరాబాద్, జూన్ 21

విదేశీ సహకారంతో రాష్ట్రంలో ఒకదుక్కఇనుము ఫ్యాక్టరీని, ఒక గ్లాసు ఫ్యాక్టరీని త్వరలో కార్పొరేషన్ నెలకొల్పనున్నదని ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషను అధ్యక్షుడు శ్రీ ఏ. వి. భానోజీరావు నేడిక్కడ వెల్లడించారు. ఒక లక్షటన్నుల శక్తిగల దుక్కఇనుము కర్మాగారాన్ని స్థాపించడానికి గాను భారతప్రభుత్వం కార్పొరేషనుకు లైసెన్సు మంజూరుచేసినదని చెపుతూ, దాని ఉత్పాదకశక్తిని నూడులక్షల టన్నులమేరకు పెంచవలసినదిగా భారతప్రభుత్వాన్ని కార్పొరేషన్ కోరడానికి సంకల్పించినదనీ, ఆప్రతిపాదనను కేంద్రం అంగీకరించగలదన్న ఆశాభావాన్ని వ్యక్తపర్చారాయన.

బ్రిటన్, పశ్చిమ జర్మనీ, హంగేరీ మరియు నార్వేదేశాలలో మూడువారాలపాటు పర్యటించి గతవారం విచ్చేసిన శ్రీభానోజీరావు నేడిక్కడ విలేఖరులతో మాట్లాడుతూ పైవిషయాన్ని వెల్లడించారు.

భారీఎత్తున స్థాపితంకానున్న యీ ఉక్కు ప్రాజెక్టుకు మూడుకోట్లనుండి 7 కోట్లలోగా వ్యయముకాగలదని అంచనా వేయబడినదనీ, అది దాని ఉత్పాదకశక్తిపై ఆధారపడి వుంటుందని శ్రీభానోజీరావు వెల్లడించారు.

హంగేరీ సహకారంతో గాసుఫ్యాక్టరీ

హంగేరీ సహకారంతో నెలకొల్పబడనున్న గ్లాసుఫ్యాక్టరీకిమూడుకోట్ల రూపాయల మేరకు ఖర్చుకాగలదని అంచనా వేసినట్లు శ్రీరావు తెలిపారు. ఈఫ్యాక్టరీ గ్లాసుఫలకాలను, గ్లాసు షీటాలను, గ్లాసుషెల్స్‌ను, గ్లాసుట్యూబులను ఉత్పత్తి చేస్తుందని అన్నారు.

ఈరెండు ఫ్యాక్టరీలు 1967 నాటికల్లా ఉత్పత్తి ప్రారంభిస్తాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపర్చారు.

దుక్కఇనుము కర్మాగారము మరియు గ్లాసుప్రాజెక్టు స్థాపనకుసంబంధించి ఆదేశాలకు వెళ్లడం ప్రధానోద్దేశ్యమైనప్పటికి ఎలక్ట్రిక్ మోటార్లు, విద్యుచ్ఛక్తి కేబుల్స్ వంటికొన్ని ఇతర ప్రాజెక్టులకు యూరప్‌లోని కొన్ని సంస్థల సహకారాన్ని పొందడానికిగల అవకాశాలను కూడా అన్వేషించడం జరిగిందని శ్రీభానోజీరావుచెప్పారు.

1947నాటి వైఖరికి పాక్ కట్టుబడిఉన్నదట

భుటో పాతపాట

రావల్పిండి, జూన్ 21

కాశ్మీర్ రాష్ట్ర ప్రజల అభీష్టాలకు అనుగుణ్యంగా కాశ్మీర్ సమస్య పరిష్కరింపబడాలన్న 1947 నాటి వైఖరికి పాకిస్తాన్ కట్టుబడి ఉన్నదని పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో నేడిక్కడ అన్నారు. కాశ్మీర్ రాష్ట్ర ప్రజలకు ఆమోదయోగ్యం కాని ఎట్టి పరిష్కారం శాశ్వతమూ గౌరవప్రదంకాజాలదని అసెంబ్లీలో చెప్పారు. ఆ సమస్య పరిష్కారం కానిచో ఉభయ దేశాల మధ్య శాశ్వత స్నేహం నెలకొనజాలదని అన్నారు.

నెహ్రూ స్మృత్యర్థం శాస్త్రీయ మ్యూజియం

ప్రముఖుల సూచన

న్యూఢిల్లీ, జూన్ 21

అభివృద్ధిచెందిన పశ్చిమ దేశాల్లో స్థాపించబడిన పద్ధతులపై, నెహ్రూ సంస్మృత్యర్థం ఒక శాస్త్రీయ మ్యూజియాన్ని ఆయనపేరుతో నెలకొల్పాలని ఇక్కడ సూచించబడింది.

భారతపార్లమెంటరీ మరియు శాస్త్రీయ సంఘం అధ్యక్షుడైన శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రి గౌరవార్థము ఏర్పాటుచేసిన ఇష్టాగోష్ఠికి ప్రముఖులు హాజరైనారు. పాటిల్, దాసప్ప, కపీర్, ఛాకర్, ఎస్. భగవంతం, కళారివంటి వారుకూడా ఉన్నారు.

కృష్ణా జిల్లా కలక్టర్‌గా జి. ఆర్. నాయరు

మచిలీపట్టణం, జూన్ 21

పశ్చిమ గోదావరి జిల్లా కలక్టర్ జి. ఆర్. నాయర్ కృష్ణా కలక్టరుగా ఈనెల 18న చార్జీతీసుకున్నారు కృష్ణా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్‌గా జి-హనుమంతనాయుడు చార్జి తీసుకున్నారు-మచిలీపట్టణం మున్సిపల్ కమిషనర్‌గా హరిశంకర్ చార్జి తీసుకున్నారు-

ఫ్యాషన్స్‌కు
వోటు చేయండి

ఫ్యాషన్స్ పరిశుభ్రమైన డ్రై క్లీనింగ్, డైయింగ్ అండ్ డార్నింగ్.

ఫ్యాషన్స్ స్వల్పమైన కుట్టుపనులు, పోయిన బటన్స్ ఛార్జీ లేకుండా చేయించబడును.

ఫ్యాషన్స్ కన్వెషన్ కూపనుల ద్వారా ఖాతాదార్లకు 20% వరకు తగ్గింపు.

ఫ్యాషన్స్ పరిశుభ్రముగా, త్వరితముగా నమ్మకముగా సర్వీసు చేయబడును.

ఫ్యాషన్స్ డైయర్స్ & క్లీనర్స్ రిసర్చ్ ఆర్గనైజేషన్ & బ్రిటిష్ లాండరర్స్ రిసర్చ్ అసోసియేషన్ (లండన్)లో సభ్యత్వం కలిగిన సంస్థ ఇది ఒక్కటే.

మా ఎన్నికహామీ

అందమైన, పరిశుభ్రమైన వస్త్రములు
మరియు ఆకర్షణీయ గృహములు
దయచేసి మీ వస్త్రములను

—ఫ్యాషన్స్—

ఎలక్ట్రిక్ డ్రైక్లీనర్స్‌కు పంపించండి

హైదరాబాద్, సికింద్రాబాద్ నగరములలో 12 బ్రాంచీలు కలవు.

(AA)

గంధమల్ల చెరువు నిర్మాణం

బిల్లాకలెక్టర్ శ్రద్ధ

భువనగిరి, జూన్ 21

భువనగిరి తాలూకాలోని గంధమల్ల గ్రామ చెరువును దాదాపు 1 లక్ష 75 వేల రూపాయల ఖర్చుతో నిర్మాణము అగుచున్నది. ఈనిర్మాణము ద్వారా ఆప్రాంతం రైతులకు 600 ఎకరాల తరి భూమి సేద్యముఅగును. జిల్లా కలెక్టరు శ్రీ కె. బి. లాల్ భువనగిరి ఆర్.డి.ఒ. తహసిల్దార్, నీటిపారుదల ఇంజనీర్లు చెరువునిర్మాణము జరుగుచున్న ప్రదేశమునకువెళ్ళి కట్టడములను పరిశీలించి అతి త్వరలో పని పూర్తి కావలయునని అదనంగా 100 మంది కార్మికులను పనిలోచేర్పించారు. వర్షాకాలములోనే చెరువునీరు సేద్యమునకు ఉపయోగపడునట్లుగా త్వరలో నిర్మాణంపూర్తి చేయవలసినదిగా కోరారు.

మీ జీవితానికి ఒక నూతన జ్యోతి

* నూతన శక్తి
* నూతన ఉత్సాహం
* నూతన ఉత్తేజం
* నూతన జీవితం కావాలంటే

డాక్టర్ రాజపుత్

R. M. P, A. P. & B. S.
(గవర్నమెంట్ రిజిస్టర్డు)

స్త్రీ పురుషుల వ్యాధుల చికిత్సలో నిపుణులు, డాక్టర్ గారిని సంప్రదించి చికిత్సనైకొని నూతన ఆరోగ్యాన్ని పొందండి. మరియు తమ వివాహ అర్హత జీవితము పొందండి.

శాస్త్రీయంగానూ, విద్యుత్ యంత్రములతోనూ, అద్భుత చికిత్సవలన కొత్త యౌవనాన్ని పుంసత్వమును, పుష్టిని పొందండి!

జగజీత్ డిస్పెన్సరీ

(స్థాపితం: 1953)

న్యూ ఆగాపురారోడ్
దర్గా యూసుఫ్ సాహెబ్ వెనుక
గాంధీ విగ్రహం వద్ద, నాంపల్లి
హైదరాబాద్

సంప్రదించు వేళలు:
ఉ॥ 9-00 గం॥ నుంచి మ॥ 1-00
సా॥ 5-00 గం॥ నుంచి,
రా॥ 9-00 వరకు

నోటు: చికిత్స విషయములు చాలా రహస్యముగా ఉంచబడును.

12వ సంయుక్త వారం!

అశోక్- హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.

ప్యారడైజ్- సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30

అశోక్ టాకీసులో కీ॥ శే॥ పండిట్ నెహ్రూ అస్థి నిమజ్జన వార్తా చిత్రం చూపబడుచున్నది.

—ఈస్ట్ ఇండియా రిలీజ్.

7 వ వారం!

బి. ఆర్. ప్రొడక్షన్స్:

పిటలమీది పెళ్లి

కా: జగ్గయ్య, చలం, రమణమూర్తి, రమణారెడ్డి, పి. ఎస్. ఆర్, కుటుంబరావు, హేమలత, కృష్ణకుమారి, గుమ్మడి, సూర్యకళ.

నిర్మాత, దర్శకుడు:
ఘంటసాల కృష్ణమూర్తి

సెలెక్టు- బొలారం
ఆటలు: 3-30, 6-15, 9-30

—ఉషా ఫిల్మ్స్ విడుదల.

శరీరానికి అతికించేందుకు విడిభాగాలు

ఆధునిక శస్త్ర చికిత్స సాధించిన విజయాలు:

కొత్త అవయవాన్ని అతికించితే అది సక్రమంగా పనిచేస్తుందా? దానికి సప్లయి అయ్యే రక్తం, తద్వారా ప్రాణవాయువు సప్లయిపై ఆధారపడి ఉంటుంది ఇది. మూత్రపిండం, ఊపిరితిత్తులూ, చర్మం వంటి వాటన్నింటికీ వర్తించుతుంది ఈ సూత్రం. కార్నియాకు మాత్రమే చాలా తక్కువ ప్రాణవాయువు అవసరమవుతుంది.

గాయపడిన కొద్దిగంటల వ్యవధిలో కాళ్ళుచేతులూ, వేళ్ళవంటి వాటిని తీసేసి వాటికి బదులు కొత్త వాటిని అతికించి, తత్సంబంధమైన నరాలనూ, రక్తనాళాలనూ సర్జన్లు కలిపేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. రక్తప్రసరణం మళ్ళీ మామూలుగా జరిగితే ఇట్లా అతికించే, అవయవాలు సక్రమముగా శరీరంలో నాటుకుంటవి. కనుకనే ఈ చికిత్స అంతా త్వరత్వరగా జరగడం అవసరం.

దంతాలు

పిప్పి పన్ను, పుచ్చిన దంతాలకు బదులు ఆరోగ్యవంతమైన పండ్లను అమర్చవచ్చు. అయితే రోగి నోట్లో నుంచి పంటిని తీసివేసిన ఖాళీలోని అరలోనే కొత్త పన్నును అమర్చాలి. ఇటువంటి చికిత్సలో ఉపయోగించే దంతాలు ఆరోగ్యవంతంగా ఉండడం చాలా అవసరము.

ఇటువంటి చికిత్స జరిగే రోగులు దవడలో కొత్తగా అమర్చే దంతం చుట్టూ రక్తవాహికలు కొత్త పన్ను పైకప్పులోకి ప్రవేశిస్తవి.

బార్బరా ఇవాన్స్

ఈ రకం శస్త్ర చికిత్సలలో ఉపయోగించే పిడి అవయవాలనూ, రక్తనాళాలనూ చాలా భద్రంగా అట్టిపెట్టాలి. అవసరంలేనివారి శరీరంలో నుంచి రక్తనాళాలను వేరుచేసి భద్రం చెయ్యాలి.

వ్యాధిభారణంగా చెడిన రక్తనాళాలకు బదులు కృత్రిమ నూలును కొంత మంది సర్జన్లు ఉపయోగిస్తున్నారు. టెఫ్లాన్, టైలాన్, డాక్రన్ వంటి వాటిని హృదయకవాటాల వంటి వాటికి జరిగే చికిత్సలలో ఉపయోగిస్తున్నారు.

రోగి శరీరంలో అమర్చడానికి వీలైనకవాటాలను లండన్, సెయింట్ జార్జి ఆస్పత్రిలో కొంత మంది బ్రిటిష్ డాక్టర్లు రూపొందించినారు.

మరో పద్ధతి

కవాటాలనుంచి కవాటాలను వేరుచేసి భద్రంచేసే పద్ధతే మంచిదని మరికొందరు సర్జన్ల అభిప్రాయం.

ఈ విధంగా అవయవాలను అతికించే చికిత్సలో వచ్చే సమస్యలు అవయవాలను శరీరంనుంచి వేరుచేయడానికి సంబంధించినవే; అతికించడానికి సంబంధించినవికావు. కొత్త అవయవాన్ని తనలోకి శరీరంలో తీసుకునే అంశానికి సంబంధించినవి. ఎందుచేతనంటే అన్యద్రవ్యాలు లోపలికి ప్రవేశించడానికి వీలులేకుండా ప్రతి శరీరంలోనూ రక్షణ ఉన్నది. ఇతర గ్రంథులనూ నాళాలనూ అంత త్వరగా తనలోనికి చేరనివ్వదు శరీరం. అయితే కార్నియా విషయంలో ఇట్లా జరుగదు.

పోతే కవాటాలలోమాత్రం ఒకరి అవయవాలను మరొకరికి సులభంగా అమర్చవచ్చు. ఒకే ఒక జత గ్రంథులనుంచి కవాటాల అవయవాలన్నీ రూపొందినవి కనుక ఇది సులభం. ఇటువంటి టిస్యూలను గురించి ప్రత్యేక కృషి చేసినందుకు బ్రిటిష్ జీవశాస్త్రవేత్త డాక్టరు పీటర్ యెడావర్, ఆస్ట్రేలియా శాస్త్రవేత్త సర్ యెక్ ఫర్ లేన్ ఒర్నెట్‌లకు నోబెల్ బహుమతి లభించినది. కొత్త నాడులను నిగ్రహించే శక్తిని తగ్గించే అంశంగురించి ప్రత్యేక కృషిచేసినారు వారిద్దరూ.

సమస్యలు

బంధువు ప్రాణాన్ని లేదా స్నేహితుని ప్రాణాన్ని నిలబెట్టేందుకు ఆరోగ్యవంతమైన మూత్రపిండాన్ని ఇస్తానని ఎవరన్నా అన్నారనుకోండి. దానిని తీసుకొనడంలో చాలా చిక్కులున్నాయి. ఒకే పోలికనఉండే కవాటాల అవయవాలు మాత్రమే ఇట్లా అతకడానికి పనికి వస్తవని తెల్సుకున్నాము గదా? అటువంటి ఒకరి అవయవాలను మరొకరికి అమర్చితే కొత్త అవయవాన్ని శరీరం నిగ్రహించే అవకాశం తగ్గుతుంది. ఇక్కడ గమనించవలసిన ముఖ్యమైన సంగతి ఇద్దరి రక్తమూ ఒకే కోవలోనిదై ఉండాలి. ఇందుకు ఉపయోగపడే అవయవ పరీక్షా పద్ధతి ప్రస్తుతం పరిశీలనలో ఉన్నది.

శవాల అవయవాలు

ఒక రోగికోసమని ఆరోగ్యవంతుని మూత్రపిండంవంటి అవయవాలను వేరుచేస్తే రోగి శరీరంలో అవి అమరుతవో లేదో తెలియదు. కనుక ఇటువంటి ప్రమాదాన్ని నివారించేందుకని బంధువుల అనుమతితో శవాలనుంచి అవయవాలను వేరుచేసి భద్రం చేస్తున్నారు నిపుణులు. ముచుగడ్డతో భద్రం చెయ్యాలి ఇట్టి మూత్ర పిండాలను. బయటికి తీసిన వెంటనే అమర్చాలి. వాటిని ఆ విధంగా భద్రంచేసి ఉంచడం ఓ సమస్య. కార్నియాలూ, రక్తనాళాలవలే మూత్ర పిండాలను వేరుచేసి నిలవ ఉండడం సాధ్యంకాని పని ప్రస్తుతం.

శస్త్రచికిత్సా విధానాలు చాలా అభివృద్ధి చెందినవి. మూత్రపిండాలనూ, ఊపిరి తిత్తులనూ, కనుగ్రుడ్లనూ శరీరంలో అతకడం సాంకేతికంగా సాధ్యమే. అయితే సాధించవలసినది ఇంకా చాలాఉన్నది. కవలలు కాని ఇతరుల మూత్రపిండాలను తీసి ఒకరి మూత్రపిండాలను మరొకరిలో అమర్చితే అరుగురు మాత్రమే సంవత్సరం కంటే ఎక్కువ కాలం బతికినారు.

ఇటువంటివి మూడు సందర్భాలను ఎడింబరో డాక్టరు ఆచార్య ఎమ్.ఎఫ్. ఎ. వుడఫ్ చెప్పినారు. ఇట్టి చికిత్స చేసిన రోగులకు వారు "ఇమురాన్" ఏక్టినోమిసిన్ సి" వాడినారు.

ఇటువంటి మందులను రోగికివాడే చికిత్సలో కూడా కొన్ని అసౌకర్యాలున్నాయి. అంటువ్యాధులను నిరోధించేశక్తి తగ్గుతుంది రోగికి. చింపంజీ మూత్రపిండాన్ని ఒకరోగికి ఇటీవల అమర్చినారు మూత్రపిండంలోపంచల్లకాక న్యుమోనియా వ్యాధితో మరణించినాడు ఆ రోగి.

మూత్రపిండాలకు వ్యాధులు రావడానికి కారణమేమిటనే అంశం గురించి, ఇతర అవయవాలను తిరస్కరించకుండాచేసే మందులను గురించి ఇంకా యింకా పరిశోధనలు జరగాలి.

—....

కారపుర్డెడ్డిపల్లి కాల్పుల కేసు

మొత్తం 22 మంది నిందితులపై కేసు కొట్టివేత

కడప, జూన్ 21

కారపుర్డెడ్డిపల్లి కాల్పుల కేసులో మొత్తం 22 మంది నిందితులను నిర్దోషులుగా విడుదలచేస్తూ కడప అడిషనల్ సెషన్స్‌జడ్జి ఎం.ఎన్. నారాయణాచార్యులుగతవారం తీర్పుఇచ్చారు సెషన్స్‌కోర్టులో ఈకేసు విచారణ 14 రోజులు సాగింది. ప్రాసిక్యూషన్ వైపు 24గురు సాక్షులు విచారింపబడినారు. నిందితులవైపు ఎట్టి సాక్షులు విచారింపబడలేదు.

—

లారీ ఢీకొని ఇద్దరి మృతి

హైదరాబాద్, జూన్ 21

దక్షిణవిశాఖలోని ఆదివరం గ్రామంలో ఒక గుడిసెకు లారీగుద్దుకొని ఇద్దరు చనిపోయారు. ఈ సంఘటన రాత్రి 11-30 గంటలకు జరిగింది. గుడిసె ముందు భాగంలో ఎన్. ముత్యాలు, ఆతనిభార్య, కుమారుడు నిద్ర పోతుండగా లారీ వచ్చి ఢీకొన్నది. ముత్యాలు భార్య, ఆతని కొడుకు చనిపోయారు. ముత్యాలు ధీవ్రమైన గాయాలు తగిలాయి.

—

అమెరికాతో పరిష్కారానికి చైనా షరతు

హాంగ్‌కాంగ్, జూన్ 21

రెండు "సూత్రాల"పై అమెరికాతో తనకుగల వివాదాలను పరిష్కరించుకోవడానికి చైనాసిద్ధంగాఉందని చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్ ఈ ఇంటర్వ్యూలో చెప్పారు. వాటిలో ఒకటి.

తైవాన్‌నుండి తనసాయుధ దళాలను ఉపసంహరించుకుంటానని అమెరికా ప్రభుత్వం హామీ ఇవ్వాలి.

వార్సాలోరాయబారుల స్థాయిలో ఉభయదేశాల మధ్య చర్చలు జరిగిన సందర్భంలో అమెరికా దాన్ని వ్యతిరేకించినదని మార్షల్ అన్నారు.

—

ఎగువ కృష్ణా ప్రాజెక్టు

బెంగ్లూరు, జూన్ 21

ఎగువ కృష్ణా ప్రాజెక్టు యొక్క రు-120 కోట్ల నిర్మాణ వ్యయాన్ని భరించవలసినదిగా తాము కేంద్రప్రభుత్వాన్ని కోరినటుల మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్- నిజలింగప్ప నేడు మైసూరు శాసనసభలో తెలిపారు- ఈ ప్రాజెక్టు బిజాపూరు, గుల్బర్గా, రాయచూరు జిల్లాలలో పదిలక్షల ఎకరాలకు నీటిసదుపాయాన్ని కల్గిస్తుంది

విద్యావేదిక

టీచర్లను క్రుంగదీసే లోపభూయిష్టమైన పనిగంటల హెచ్చింపు సర్క్యులర్

కృష్ణశ్రీ

ఉపాధ్యాయ వృత్తిలోని సాధక బాధకాలు మన దేశంలో వేలాది రూపాయలు వేతనాలు, అలవెన్సుల పేరున సుఖాయాసంగా సంపాదిస్తున్న ఉన్నతోద్యోగుల కర్థంకావు. ఇక అవసరమున్నా లేకపోయిన కమిటీల నియామకం ద్వారా లక్షలాది రూపాయలు వ్యయమగుటయేకాక, యిట్టి అనర్థక కమిటీల నిర్ణయాలు, సిఫారసులు పనిచేస్తున్న వారికడుగడుగునా ప్రతిబంధకం కలిగిస్తున్నవి కాలట్టి యే కేంద్రమంత్రి శ్రీ చాగ్లా సుమారు 50 కమిటీలను రద్దుచేశారు.

"పచమ్రి" పెద్దల నిర్ణయం

ఎవరో కొందరు పెద్దలు పుట్టగా ట్రావెలింగ్ అలవెన్సును పొంది విహారాల కనువైన పచమ్రిలో చేసిన నిర్ణయ ఫలితమే దేశంలో పాఠశాలల పనికాలం హెచ్చింపు. విద్యపట్ల యుత అభిమానంగల అధ్యాపకులోద్యోగ సభ్యులు కనీసం కేంద్ర ప్రభుత్వపు కరువు భత్యమైనా దేశములోని ఉపాధ్యాయులందరికి అనువర్తింపబడేటట్లు సిఫారసు చేయలేదేమి? పని గంటల హెచ్చింపు ఒక విద్యాలయాలకే ఎందుకు వర్తింప చేయబడింది? అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో కూడ యిట్టి అవసరం గుర్తింపబడలేదా?

ఉపాధ్యాయులు నిర్ణయించుకోవలసిన అంశం

ఉపాధ్యాయుల పనిగంటలకాలము హెచ్చింపు నిర్ణయం దేశంలోని ఉపాధ్యాయ సంస్థలతో సంప్రదించకుండగానే జరిగింది. ఇది ప్రజాస్వామ్యదేశలక్షణం కాదు. ప్రస్తుతం విద్య "రాష్ట్రజాబితా"లో విషయముగాఉన్నప్పుడు దేశంలో విద్యా విధానం ఒకే స్వరూపంలో లేనప్పుడు, పని గంటల నిర్ణయం కూడా ఏ రాష్ట్రానికి కారాష్ట్రం చేసి కొనవలసి ఉండెను.

రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రశ్నావళిని పంపి కేంద్రం అమలులో పెట్టవలసి ఉండెను. మన దేశంలో విద్యాప్రమాణాలు అసంతృప్తికరంగా ఉండుటకు కారణం ఉపాధ్యాయుని విధులలో పాలకుల నిరంతర జోక్యమే.

పాఠశాలలు ఫ్యాక్టరీలు కావు

కర్మాగారాలయితే అవసరపు ఉత్పత్తికోసం కార్మికులతోసంప్రదించకుండా పనిగంటలకాలము హెచ్చింపవచ్చును. దీనికి కార్మికుని ఆమోదం కూడా లభిస్తుంది. కారణం "ఓవర్ టైం"దొరుకుతుందనే సంతృప్తి. "ఓవర్ టైం" నిరాకరిస్తే పని పద్ధతుల్లో నెమ్మదిగా చేయడంవంటి చర్యలకు కార్మికులు కడంగుతారు. అందుచేతనే పరస్పర సంప్రదింపులు, యాజమాన్యముతో కార్మికులకు పాలువంటి సూత్రాలు కేంద్ర ప్రభుత్వ ప్రాతిపదికగా ప్రకటింపబడినవి. ఇక తెలివిని అధికం చేయడం ఉత్పత్తులవల్ల సాధించేదేమీ కాదు.

ఉపాధ్యాయుని మానసికోత్సాహము పై ఆధారపడి యుండేది. "లెజర్" పీరియడ్ తర్వాత పీరియడ్ లో ఉపాధ్యాయుడెంత ఉత్సాహంగా బోధిస్తాడో పాఠశాలల పనితో పరిచయమున్న వారికి విదితము. అట్లే పాఠశాల మొదటి పీరియడులో ఉన్న ఉత్సాహం కడపటి పీరియడులో ఉండదు.

క్రొత్త సర్క్యులరు

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వు ననుసరించి 1964-65 వ సంవత్సరమునుండి సెకండరీ పాఠశాలలలో టెర్మినింగ్ పాఠశాలలు, ఓరియంటల్ పాఠశాలలు అంగ వైకల్యపు విద్యార్థుల పాఠశాలలవంటి ప్రత్యేక పాఠశాలలలో కనీసం పాఠశాలల పనిదినాలు 220, కనీస బోధనా కాలపు గంటలు 1200 గం నిర్ణయింపబడినవి.

ఈ సర్క్యులర్‌లో పెద్ద రహస్యమేమిటంటే ఒకే సర్క్యులర్‌లో రెండు ఉత్తర్వులు యిమిడి ఉన్నవి. ఒకటి పనిరోజుల హెచ్చింపు రెండవది దైనిక గంటల పెరుగుదలఅంటే పూర్వం కనీసం పనిరోజుల కాలం 200 దినాలుంటే అది అదనంగా 20 రోజులకు ఎక్కువ "బాకెన్సి"తో పెంచబడింది.

పూర్వం రోజూ పనిచేయు కాలం 5 గంటలుంటే యిప్పుడు 5న్నర గంటలకు పెంచడం ద్వారా 200 అదనపు గంటలు సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయులు పనిచేయవలసి వస్తున్నది దీని విపులార్థం యీ సంవత్సరంనుండి ఉపాధ్యాయుడు 40 దినాలు యెక్కువగా పనిచేయవలసి వస్తుంది.

ఉపాధ్యాయుని వృత్తి స్వరూపం

సాధారణంగా ఒక సెకండరీ పాఠశాల ఉపాధ్యాయుడు యింటినద్ద కనీసం ప్రతిదినం రెండుగంటలు అదనంగా పాఠశాలల పనులలో నిమగ్నుడై ఉంటాడు. మినిస్టీరియల్ సర్వీస్‌లో ఉద్యోగులకిట్టి దురవస్థ ఉండదు. తరచుగా ఆఫీసులలో కనబడేది. "టీ! టే"ల కదలికయే కాని పైళ్ళ కదలికకాదు.

ఉపాధ్యాయుని పని "రొటీను"కేలికి చెదిరివదిలాడు. మారుచున్న సిలబస్, పుస్తకాలు, పిల్లల సమస్యలతో వ్యవహరించవలసి ఉంటుంది. కాని దప్తరులలో "డాష్టుల" స్వరూపముతా ఒకే రీతి ఉంటుంది. ఉపాధ్యాయుడు నిర్ణీతమైన "టైం టేబిలు" ననుసరించి పనిచేస్తాడు. ఉపాధ్యాయుని పనిపై అడుగడుగునా "చెక్" ఉంటుంది.

ఒక తరగతిలో ఉపాధ్యాయుడు పనిని అలక్ష్యంచేస్తే విద్యార్థులు ఫిర్యాదు చేయడమో, తల్లిదండ్రులకు తెలపడమో లేక ఆ ఉపాధ్యాయుని మార్చమని ఆందోళన చేయడమో జరుగుతుంది. ఇదికాక పిల్లల ప్రశ్నల పరంపరకు తట్టుకోవాలి.

ఇక ఆఫీసులకు టైంటేబిలు అనేది లేదు. పై అధికారులను సంతృప్తిపరిస్తే వెళ్లు ఎంతకాలం "పెండింగ్" పెట్టినా పర్వాలేదు.

ఇక అధ్యాపకుడు మేధాశక్తిని, సాంకేతిక ప్రయోగాత్మక విజ్ఞానాన్ని ప్రదర్శించాలి ఇక ఉపాధ్యాయుడు ప్రణాళికా కార్యకలాపాలకు తోడు అనుదినం పెరుగుచున్న సహ ప్రణాళికా కార్యకలాపాలను కూడ నిర్వహించడంతో సతమత మవుతున్నాడు.

నిర్విరామ ఉపాధ్యాయ వృత్తి

వృత్తులన్నింటిలో ఒక ఉపాధ్యాయుని పైననే యింటిలోను పాఠశాలలోను కూడ వృత్తిపనుల భారము వేయబడినది. వైద్యంవంటి వృత్తులలో యింటిదగ్గర చేసే పనులకు ధనార్జనావకాశాలు అనంతంగా ఉన్నవను, శక్తించి ప్రయివేటుట్యూషన్ చెప్పుకునే న్యాయమైన హక్కుకూడ ఉపాధ్యాయునికి లేదు.

కొన్ని రాష్ట్రాలలో పాఠశాలకు భూదానికి రెండుసెలవు లివ్వబడుతున్నవి. శనివారమంతా పాఠముల సంసిద్ధత, పిల్లల ప్రాత:పయోగాత్మక పనుల పరిశీలన, ఆదివారం విశ్రాంతి దినంగా ఉద్దేశింపబడినది. పూర్వపు హైదరాబాదు రాష్ట్రంలో శుక్ర, ఆదివారాలు సెలవుదినాలుగ గుర్తింపబడుచుండెడివి.

అయితే దీని వలన విద్యాప్రమాణాలు దిగజారలేదు. ఇదివరకే శ్యాజుయల్ "సెలవులుకూడ తగ్గింపబడినవి

ఇక శనివారమంతా పనిచేస్తే ఉపాధ్యాయుని బజారుపనులను చూచే వ్యక్తులెవ్వరు? ఆదివారం మార్కెటే బంద్ కదా.

జాతీయ దినాలు సెలవుదినాలు కావు

స్వాతంత్ర్యదినోత్సవము, గాంధి జయంతి, రిపబ్లిక్ దినోత్సవపు దినాలు శ్యాలెండరులో సెలవుదినాలుగా ప్రకటింపబడినా పాఠశాలలకు సంబంధించి వంతవరకు ఆరోజుపని భారం మూడు రోజుల భారానికి సమానం.

ఏలయనగా ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి ఒక్కవైపు ప్రభుత్వానికి ఖర్చుకాకుండ యీ దినాలు మహావైభవంగాజరుపాలని సేవోలెస్టయిల్ ఆదేశాలు అఖరిఘడియలో పాఠశాలలకు అందజేయబడుతాయి. ఈ ఉత్సవాలు జరుపాలంటే వారంరోజులు రాతింబవళ్లు ఉపాధ్యాయులు కార్యక్రమాలను తయారు చేయవలసి ఉంటుంది. తక్కినశాఖలలో జాతీయ దినాలలో ఝండావందనం, విందు మాత్రమే కార్యక్రమాలు జరిగి నిర్బంధంలేదు.

దసరా సంక్రాంతి సెలవులు కూడా పనిదినాలే

దసరా సెలవులు త్రైమాసిక పరీక్షా పత్రాల "కరెక్షన్"తోటి సంక్రాంతి సెలవులు షడ్మాస పరీక్షా పత్రములు దిద్దుటతోను ఉపాధ్యాయులు గడుపవలసి వచ్చుచున్నది.

ఈ అదనపు కష్టానికి ప్రతిఫలం శూన్యం. అసలు అధికారులలోనే ఈ సెలవుల లక్ష్యం విస్మరింపబడుచున్నది. మత సంబంధ మయిన సెలవులు మత సంబంధ కార్యక్రమాల కొరకు ఉద్దేశింపబడినవి కాని అదనపు పనికి వినియోగించుటకొరకు కాదు.

వేసవి సెలవుల ప్రయోజనం శూన్యం

ఏప్రిల్ ఆఖరు వారంలో పాఠశాలలు మూసివేయబడుచున్నప్పటికిని ఉపాధ్యాయులు వార్షిక పరీక్షల ఫలితాల నిర్ణయమునకయి ఒక వారం సెలవులలో పనిచేయవలసి వచ్చుచున్నది. మేమొదటివారంలో ఏప్రిల్ తీత నిరీక్షణ రెండవవారంలో స్వగ్రామ ప్రయాణ సన్నాహమో, తిరుపతి యాత్రకు ఏర్పాటులో చేయుటకు ఉపక్రమిస్తాడు.

అకస్మాత్తుగా "రెఫ్రెషర్ కోర్సు బెయినింగు" ఆర్డర్లు, ఇవి తప్పించుకొని స్వగ్రామం వెళ్ళినా పంచాయతి ఎలక్షన్‌ల నిర్వహణమే తిరిగి ఉద్యోగ స్థానానికి రావాలని టెలిగ్రాంద్వారా అత్యవసర ఆదేశాలు! అయితే తిరిగి వచ్చేందుకు ప్రయాణపు ఛార్జీ అతన్ని యెదుర్కొంటుంది.

ఇట్లు వేసవిసెలవులలో కూడ మనోశాంతిపొందని ఉపాధ్యాయుడు మళ్ళీ ఒక సంవత్సరం విధి నిర్వహణకెట్లు అర్హుడవుతాడు? ఉపాధ్యాయుని విశ్రాంతి తీసికొనుమని అధునిక దేశాలలో నిర్బంధిస్తారు విహారపుర్పాట్లు కూడ చేస్తారు. కాని మన దేశంలోనే పూర్వమివ్వబడే రైల్వే కన్సెషనులు కూడ ఉపసంహరించడం జరిగింది.

ఆదివారాలలో ప్రయివేటు క్లాసులు

వ్యక్తిశ్రద్ధలక్ష్యంతో ఆదివారం నాడు కూడా ఉపాధ్యాయులు నేడు ప్రయివేటు క్లాసులు స్వచ్ఛందముగా నిర్వహించు చుండుట జరుగుచున్నది. హెచ్- యస్. సి. పరీక్షవంటి పల్లికు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కొరకు యీ ప్రయివేటు క్లాసులు తప్పనిసరి అవుతున్నాయి.

కొన్ని ఆదివారాలలో ప్రత్యేక ఆటలపోటీల సందర్భములో ఉపాధ్యాయులు తప్పక పాఠశాలలకు హాజరవుతున్నారు- పాఠశాల విహారములవంటి సహ ప్రణాళికా కార్యకలాపాలు కూడ ఆదివారాలలోనే ఉపాధ్యాయులు నిర్వహిస్తున్నారు.

లోప భూయిష్టమయిన సర్క్యులరు

ప్రభుత్వ సర్క్యులర్‌లో కేవలం 1200 గంటలనియే పేర్కొనబడినది కాని ఒక "వర్కింగ్ ప్లాన్" సూచింపబడకపోవుట వలన పాఠశాలలలో అసందిగ్ధ పరిస్థితి ఏర్పడినది. రాష్ట్రములో యూనిఫార్మిటి కొరకు విద్యాశాఖ ఒక స్పష్టమయిన పద్ధకం యివ్వవలసి ఉండెను. ఆధునిక విద్యాశాస్త్రము, బోధనా పద్ధతులు, శాస్త్రీయ భౌతిక మానసిక పరిస్థితులననుసరించి 5 గంటల పనికాలం విద్యావేత్తలకే పెక్కు సంవత్సరాల క్రితం శాస్త్రీయ దృక్పథంతో నిర్ణయింపబడి ఉండెను.

ఉదయం 3 గంటల బోధన సాగిన తర్వాత విద్యార్థుల ఉపాధ్యాయుల మనస్తత్వ మెట్లుండునో పాఠశాల పనితో పరిచయ మున్నవారికే తెలియును. మధ్యాహ్నం ఒకగంట విశ్రాంతికాలం కాలక్షేపకలు యింటికి పోయి హడావుడి మధ్యాహ్న భోజనం చేసి తిరిగి వచ్చుటకు సరిపోదు. మధ్యాహ్నం తేలిక విషయాలు నిర్ణయింపబడుటకు కారణం విద్యార్థులు నేర్చుకొనుటకు సుముఖులుగా నుండరు.

నాలుగు గంటలతర్వాత విశ్రాంతి యివ్వకపోతే మళ్ళీ ఆటలు మొదలగు దేహ వ్యాయామ కార్యక్రమాలకు సిద్ధంకాలేరు. సహప్రణాళికా కార్యక్రమాలు కూడ పాఠ్యప్రణాళికలో అంతర్భాగమని మరువరాదు. సెక్యులర్ ఇన్‌స్ట్రక్షన్ "నాన్ సెక్యులర్ ఇన్‌స్ట్రక్షన్" అని విభజించడం విద్యా పద్ధతి కానేరదు. ప్రతిరోజు పాఠశాలకు 15 నిముషాలు కనీసం ముందుగా విద్యార్థులు ఉపాధ్యాయులు రావలసి వచ్చుచుండటచే ఈ కాలంకూడ పని కాలముగా గుర్తించాలి.

శుక్రవారం మధ్యాహ్నంప్రార్థనా కాలం కాబట్టి తదనుగుణంగా పనిచేసే గంటలలో మార్పుచేయవలసిఉంటుంది. శనివారం మధ్యాహ్నం ఉపాధ్యాయుల సమావేశాలు విద్యార్థులకు సహప్రణాళికా కార్యకలాపాల వినియోగమునకై కేటాయింపబడినది. మధ్యాహ్న సమయం బోధనా సమయముగ మార్చడం పరస్పరవిరుద్ధము.

ఇక సెలవులు. టర్ము పరీక్షలు నిర్వహించుటకే కాలం పనిగంటలుగనే పరిగణించాలాలేదా! మార్చి ఏప్రిల్ నెలలలో తక్కువపనిగంటలున్నవి. సర్క్యులర్‌ను జారీచేసిన వారు యీవైపు అంశాలన్ని యీదృష్టియందుచుకొనినట్లు కనబడదు.

ఉపాధ్యాయుని సమర్థతకు హానికరం

తరగతిలో సగటున 60 కాలురతో ఊపిరి తిత్తుల అసాధారణ శ్రమతో, డాక్టరు బిల్లులతో దైనికంగా సతమతమవుచూ, వింధను తీసికొన్న కొద్ది రోజులలోనే వ్యాధిగస్తుడగు మండగ పనిగంటల హెచ్చింపు ఉపాధ్యాయుని మానసిక శ్రమకు, నిరుత్సాహానికి దారి తీస్తుంది.

సర్క్యులర్‌లో ఉద్యోగులకిట్టి దురవస్థ ఉండదు. తరచుగా ఆఫీసులలో కనబడేది. "టీ! టే"ల కదలికయే కాని పైళ్ళ కదలికకాదు.

ఉపాధ్యాయుని పని "రొటీను"కేలికి చెదిరివదిలాడు. మారుచున్న సిలబస్, పుస్తకాలు, పిల్లల సమస్యలతో వ్యవహరించవలసి ఉంటుంది. కాని దప్తరులలో "డాష్టుల" స్వరూపముతా ఒకే రీతి ఉంటుంది. ఉపాధ్యాయుడు నిర్ణీతమైన "టైం టేబిలు" ననుసరించి పనిచేస్తాడు. ఉపాధ్యాయుని పనిపై అడుగడుగునా "చెక్" ఉంటుంది.

ఒక తరగతిలో ఉపాధ్యాయుడు పనిని అలక్ష్యంచేస్తే విద్యార్థులు ఫిర్యాదు చేయడమో, తల్లిదండ్రులకు తెలపడమో లేక ఆ ఉపాధ్యాయుని మార్చమని ఆందోళన చేయడమో జరుగుతుంది. ఇదికాక పిల్లల ప్రశ్నల పరంపరకు తట్టుకోవాలి.

ఇక ఆఫీసులకు టైంటేబిలు అనేది లేదు. పై అధికారులను సంతృప్తిపరిస్తే వెళ్లు ఎంతకాలం "పెండింగ్" పెట్టినా పర్వాలేదు.

ఇక అధ్యాపకుడు మేధాశక్తిని, సాంకేతిక ప్రయోగాత్మక విజ్ఞానాన్ని ప్రదర్శించాలి ఇక ఉపాధ్యాయుడు ప్రణాళికా కార్యకలాపాలకు తోడు అనుదినం పెరుగుచున్న సహ ప్రణాళికా కార్యకలాపాలను కూడ నిర్వహించడంతో సతమత మవుతున్నాడు.

నిర్విరామ ఉపాధ్యాయ వృత్తి

వృత్తులన్నింటిలో ఒక ఉపాధ్యాయుని పైననే యింటిలోను పాఠశాలలోను కూడ వృత్తిపనుల భారము వేయబడినది. వైద్యంవంటి వృత్తులలో యింటిదగ్గర చేసే పనులకు ధనార్జనావకాశాలు అనంతంగా ఉన్నవను, శక్తించి ప్రయివేటుట్యూషన్ చెప్పుకునే న్యాయమైన హక్కుకూడ ఉపాధ్యాయునికి లేదు.

కొన్ని రాష్ట్రాలలో పాఠశాలకు భూదానికి రెండుసెలవు లివ్వబడుతున్నవి. శనివారమంతా పాఠముల సంసిద్ధత, పిల్లల ప్రాత:పయోగాత్మక పనుల పరిశీలన, ఆదివారం విశ్రాంతి దినంగా ఉద్దేశింపబడినది. పూర్వపు హైదరాబాదు రాష్ట్రంలో శుక్ర, ఆదివారాలు సెలవుదినాలుగ గుర్తింపబడుచుండెడివి.

అయితే దీని వలన విద్యాప్రమాణాలు దిగజారలేదు. ఇదివరకే శ్యాజుయల్ "సెలవులుకూడ తగ్గింపబడినవి

ఇక శనివారమంతా పనిచేస్తే ఉపాధ్యాయుని బజారుపనులను చూచే వ్యక్తులెవ్వరు? ఆదివారం మార్కెటే బంద్ కదా.

జాతీయ దినాలు సెలవుదినాలు కావు

స్వాతంత్ర్యదినోత్సవము, గాంధి జయంతి, రిపబ్లిక్ దినోత్సవపు దినాలు శ్యాలెండరులో సెలవుదినాలుగా ప్రకటింపబడినా పాఠశాలలకు సంబంధించి వంతవరకు ఆరోజుపని భారం మూడు రోజుల భారానికి సమానం.

ఏలయనగా ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి ఒక్కవైపు ప్రభుత్వ

వరంగల్ జిల్లా పరిషత్తు అధ్యక్షత

శ్రీ వాసుదేవ రెడ్డి ఎం.ఎల్ ఏ ప్రకటన

హైదరాబాదు, జూన్ 21

శ్రీ పి. వాసుదేవరెడ్డి ఎ-ఎల్-ఏ-నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ వరంగల్ కాంగ్రెసు నాయకులు శ్రీ పి. ధర్మారెడ్డిని తిరిగి జిల్లా పరిషత్తు చెయిర్మన్‌గా తేవాలనిప్రయత్నాలు సాగుతుండటం విచారకరమయిన వార్త అన్నారు.

ఆయన ఇంకా ఇలా తెలిపారు:

"శ్రీ పి- ధర్మారెడ్డి తన గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఓడి పోవడముతో తిరిగి పోటీచేసేహక్కు పోగొట్టుకున్నారు. కాని యేవిధంగానయినా తిరిగి జిల్లా పరిషత్తు చెయిర్మన్‌గా అతనిని తేవాలనే ఉద్దేశముతో వరంగల్ పంచాయత్ సమితి కోఆప్టెడ్ సభ్యునిగా ఎన్నికచేయించడానికిప్రయత్నాలు సాగుతున్నాయి.

ఇది ప్రజా ప్రభుత్వ చట్టమునకు మరియు కాంగ్రెసు సాంప్రదాయానికి విరుద్ధము కూడా.

—

బొంబాయి హార్బరులో పని స్తంభన

బొంబాయి, జూన్ 21

బొంబాయి రేవు ట్రస్టు కెల్వేకు చెందిన డ్రైవర్లు, అగ్నిమాపక దళం వారు వేతనాల వివాదం కారణముగా సమ్మెనుప్రకటిస్తున్నఫలితంగా బొంబాయి హార్బరులో పని స్తంభించినది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీశాఖ
కరీంనగర్ (తూర్పు) డివిజన్

వేలము ప్రకటన

ఇందు మూలముగా సమస్త ప్రజలకు తెలియ జేయునది ఏమనగా, కరీంనగర్ ఫారెస్టు డివిజన్ (తూర్పు) లోని చిల్లర ఫలసాయము తీసుకొనుటకుగాను డివిజన్ అటవీ శాఖాధికారి, కరీంనగర్ (తూర్పు) కార్యాలయము స్థలము వరంగల్లు వద్ద 4-7-1964 వ తేది 11-00 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును. అవసరమైన వేలము మరునటి దినమునకు పొడిగింపబడును. వేలము పాడదలచుకొనిన గుత్తేదారులు వేలము షరతులు తదితర విషయములు అటవీ శాఖాధికారి కార్యాలయము నుండి పొందవచ్చును.

బి. భూమరాజం
డివిజనల్ అటవీ శాఖాధికారి
కరీంనగర్ (తూర్పు) వరంగల్లు స్థలము

మీ విలువైన సామానును వర్షాలనుండి పూర్తిగా రక్షించుటకు

టార్పాలిన్‌లు

(మోమ్ జాములు)

షాహలాల్ జి పర్బాత్

15-2-216 మహారాజ్‌గంజ్, హైదరాబాద్ (ఫోన్: 41401) వద్ద లభించగలవు.

ఇంకా

కొత్త లేక పాత గోనెసంచుల క్రయవిక్రయము చేయబడును

వ్యాపారవివరముల తెలిసికొనవచ్చును.

హైదరాబాద్ ఆస్‌బెస్టాస్ సిమెంటు ప్రొడక్ట్సు ప్రైవేట్ లిమిటెడ్

(టెక్నికల్ డిపార్టుమెంట్, సనత్‌నగర్, హైదరాబాద్-18 ఆంధ్రప్రదేశ్.

ఫిటింగ్ మరియు ఫ్యాబ్రికేషన్‌యందు అయిదు సంవత్సరముల అనుభవము కలిగిన వ్యక్తులనుండి దరఖాస్తులు పైన ఇవ్వబడిన అడ్రసుకు పూర్తి చిరునామాలతో మరియు సదరు సర్టిఫికెట్ల కాపీలతో కోరబడు చున్నవి.

అనుభవము మరియు పనితనమునుబట్టి వేతనములు నిర్ణయింపబడగలవు.



హైదరాబాద్-ఎ

మంగళవారం జూన్ 28

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 అం-వా, 6-45 భక్తి రంజని: (విజయవాడ నుండి రిలే), 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తనము (భక్తి పాటలు), 7-30జి.ఎస్.జనార్దనరావు, 7-45 రాగమంజరి బడేగులాం అలీ ఖాన్, 8-00 అం-వా, 8-15 విజయవాడ వలె, 8-30 విజయవాడ వలె, 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి (విజయ నుండి రిలే), 1-30 వాద్యగోష్ఠి. 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ వి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ వి వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 జి.ఎస్ జనార్దనరావు, 6-30 నగర వాణి, 7-00 తె-వా, 7-15 కన్నడశ్రోతలకు, 7-30 జానపదగేయాలు సమర్పణ: వి. సీతాదేవి, 7-45 రేడియో వార్తావాహిని 8-00 మీరు కోరినపాటలు, 8-30 క్లారినెట్: నిలయవిద్వాంసుడు, 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 హైదరాబాద్ వి వలె, 10-00 మధుసూదన్ భావే: ఖయాల్ 10-30 అం-వా, 10-35 వాతావరణసూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎ వలె, 9-00 ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాదు ఎవలె, 2-00 వాతావరణ సూచన, టి.సులోచన:వీణ, 2 30 ప్రసార సమాప్తి.

60.12 మీ [4990 కిలోసై]

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాదు ఎవలె, 9-15 వర్తమాన విశేషాలు., 9-25 విరామసంగీతం, 9-30 ఎమ్.ఎస్.బాలసుబ్రహ్మణ్యశర్మ, 10-00 టిసులోచన: వీణ 0-30 హైదరాబాదు ఎ వలె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాదు-సి

246.9 మీ (1220 కిలోసై)

వివిధభారతి (రిలే)

విజయవాడ

257.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, సంప్రదాయకీర్తనలు వి.శ్రీనివాసన్, బృందం, 6-55సూక్తి ముక్తావళి: 7-00తె-వా, 7-15 ప్రసార విశేషాలు, 7-30 చతురంగం, కదంబ కార్యక్రమం, 7-30 రసూలన్‌బాయ్, 8-00 అం-వా, 8-15 ప్రాంజలి, 8-30 అల్లం గోపేశ్వరావు: గోటువాద్యం, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (హైదరాబాద్ నుండి రిలే). 1-00 వనితావాణి 1-30 గానసుధ, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ఫిల్మ్ సంగీతం, 7-45 రేడియో వార్తావాహిని [హైదరాబాద్ నుండి రిలే], 8-00 వినువీధి కదంబకార్యక్రమము, 8-30 ఉభయ కుశలోపరి- శ్రోతల ఉత్తరాలకు జవాబులు. 8-45 అల్లం గోపేశ్వరరావు: గోటువాద్యం, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 వర్తమాన విశేషాలు, 9-25 లలిత సంగీతం, 9-30 శశిరేఖా పరిణయము కూచిపూడి యక్షగానము 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

విజయవాడ-బి

200 మీ (1500 కిలోసై)

వివిధ భారతి (రిలే)

కడప

265.5 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా॥ 6-00 నుండి రా॥ 9-30వరకు.

నూరుకోట్ల విలువ మేరకు రక్షణశాఖ ఉత్పత్తి

యజమానులు. ఉద్యోగులమధ్య సామరస్యం అవసరమని శ్రీ ధామస్ ఉద్ఘాటన

మురాద్‌నగర్, జూన్ 21

దేశంలో వివిధ మందుగుండు సామగ్రుల తయారీ కర్మాగారాలలో ఐదు సంవత్సరాలక్రితం రు.15 కోట్ల విలువ చేసే మందుగుండు సామగ్రులు మాత్రమే ఉత్పత్తిగా ఈ సంవత్సరం ఈ ఉత్పత్తి రు.నూరుకోట్ల విలువ మేరకు ఉండగలదని రక్షణ ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ ఎ-ఎం- థామస్ ఇటీవల ఇక్కడ జరిగిన మందుగుండు సామగ్రులు, వస్త్రాల ఫ్యాక్టరీలు, ఇనస్పెక్టరు కార్యాలయాల శాఖాలూకు నాన్ గెజిటెడు ఉద్యోగుల సమావేశములో తెలియజేశారు. ఈ సమావేశం రెండు సంవత్సరాల కొకసారి జరుగుతూ ఉంటుంది.

శ్రీ థామస్ తన ప్రసంగములో మందుగుండు ఫ్యాక్టరీల ఉద్యోగులు కార్మికులు దీక్షానిరతితో తమవిధ్యుక్త ధర్మం నెరవేర్చడం మూలముగా ఈ సంవత్సరం యింతటి అధికోత్పత్తి సాధించడానికి వీలు అయిందనీ, జాతీయ ప్రాధాన్యంగల ఈ ఉత్పత్తి కార్యక్రమం విజయవంతముగా కొనసాగడానికి యజమానులు-ఉద్యోగులమధ్య సత్సంబంధాలు, సామరస్యం మరింతగా పెంపొందడం అవసరమనీ అన్నారు.

—

నల్గొండ జిల్లా ఉద్యోగ కల్పనాసంఘం

హైదరాబాద్, జూన్ 21

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఉద్యోగుల మరియు కార్మిక యూనియన్, (సూర్యాపేట శాఖ) అధ్యక్షులు శ్రీ డి. ధర్మభిక్షం మరియు నేషనల్ యూనియన్ (ఐ.ఎన్.టి.యు.సి) సూర్యాపేట కార్యదర్శి శ్రీ జి. హెచ్. వి. శర్మ రెండు సంవత్సరాలకొరకు తిరిగి నియమింపబడిన నల్గొండ జిల్లా ఉద్యోగకల్పనాకమిటీ సభ్యులుగానియమితులయినారు.

ఇద్దరు కార్మిక సంస్థ సభ్యులతో కూడుకున్న పై కమిటికి జిల్లాకలెక్టరు అధ్యక్షులు.

—....—

కుస్తాపురం పంచాయతీ యెన్నికలు

పోచంపాడు, జూన్ 21

అర్మూర్ తాలూకాకు చెందిన కుస్తాపురం గ్రామ పంచాయతి యెన్నికలు జరిగినాయి. ఇక్కడ సర్‌పంచ్‌కు ఇద్దరు మెంబర్లు పోటీచేసినారు. మొత్తం మెంబర్లుళి మంది. శ్రీ నర్సయ్యకు 4 ఓట్లు, శ్రీ భాస్కర్ గారికి 5 ఓట్లు వచ్చినాయి. శ్రీ భాస్కర్ సర్‌పంచ్‌గా ప్రకటించినారు. శ్రీ భాస్కర్ సర్‌పంచ్ అధ్యక్షతన ఉపసర్‌పంచ్‌కు ఓట్లు వేయగా సర్‌పంచ్‌కు పోటి చేసిన శ్రీ నర్సయ్య ఉపసర్‌పంచ్‌గా యెన్నిక జరిగినాది. ప్రమాణ స్వీకారం అయిన తర్వాత నెహ్రూ ఆత్మ శాంతి కొరకు రెండు నిమిషములు మౌనమువహించి ఎలాంటి తీర్మానము లేకుండామీటింగ్ వాయిదా వేసినారు.

—

స్వర్ణకారుల పునరావాస కల్పన సంఘ అనధికార సభ్యుల పదవీకాలం

హైదరాబాద్, జూన్ 21

ఆంధ్రప్రదేశ్ స్వర్ణకారుల పునరావాస కల్పనాసంఘములోని అధికార, అనధికార సభ్యుల పదవీకాలం మే 8, 1968 నుండి రెండు సంవత్సరములు కొనసాగుతుంది.

5వ ప్రణాళికలో ప్రతి కుటుంబానికి నెలసరి ఆదాయం రు. 100

కల్గించనున్నట్టు

శ్రీమన్నారాయణ సూచన

హైదరాబాద్, జూన్ 21

వినియోగదారుల నిత్యావసర సరుకుల ధరల స్థిరీకరణా స్థోమతపైనే పంచవర్ష ప్రణాళికల విజయము ఆధారపడి ఉన్నదని ప్లానింగ్ కమీషన్ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ పేర్కొన్నారు.

విపరీతంగా పెరుగుతున్న ఆహార ధాన్యాల ధరల తగ్గింపు గురించి రాబోయే ముఖ్యమంత్రుల సమావేశము చర్చిస్తుందని ఆయన అన్నారు.

ఇక్కడొక సమావేశంలో శ్రీమన్నారాయణ మాట్లాడుతూ పైవిధంగా చెప్పారు.

"రసాయనిక ఎరువులవంటి వ్యవసాయ సరుపాయములు సరిపోనులభ్యం కాకపోవడం మరియు ప్రధానమైన నీటి పారుదల శక్తి సమకూర్చుకోలేకపోవడమే వ్యవసాయ ఉత్పత్తి తగ్గుదలకు కారణమని" ఆయన అన్నారు.

"చతుర్థ ప్రణాళికలో నిర్దేశించుకున్న 120 కోట్ల టన్నుల ఆహార ధాన్యోత్పత్తికిగాను 10 కోట్ల టన్నుల నైట్రోజనస్ మరియు 5 కోట్లటన్నుల ఫాస్‌ఫారిక్ టన్నుల ఎరువులు కావలిసి యుండును. అందువల్ల కొత్తగా ఎరువుల కర్మాగారాల స్థాపనకు అనుమతి ఇవ్వాలి అన్నారు.

శ్రీ శ్రీమన్నారాయణ "స్టేట్ ట్రేడింగ్"ను గురించి మాట్లాడుతూ "ఆహార ధాన్యముల నిల్వచేసే టోకు వర్తకులపై క్రమబద్ధమైన చర్య తీసుకోవడానికిగానుమరియు వలసిన ధాన్యమును నిల్వచేస్తూ, ఉత్పత్తి మరియు వినియోగదారుల సహకార సంఘాలు నెలకొల్పాలని అన్నారు. వ్యాపారులకు నిజ్జప్తి చేసినందువల్ల లాభం లేదన్నారు.

"బ్లాకు మార్కెటు, అధిక లాభార్జనకు పాల్పడే వర్తకులను కఠినముగా శిక్షించినట్లయితే సత్ఫలితాలు చేకూరుతాయని ఆయన అన్నారు.

ప్రతి కుటుంబమునకు నెలసరి ఆదాయం రు. 100/- లకు తక్కువ కాకుండా హామీ ఇవ్వడమే 5 వ పంచవర్ష ప్రణాళిక లక్ష్యమని అన్నారాయన.

—

ఉన్నతాధికార సంఘం ఏర్పాటుకు రాష్ట్రాల సహకార మంత్రుల నిర్ణయం

హైదరాబాద్, జూన్ 21

వ్యవసాయ ఉత్పత్తుల సహకార మార్కెటింగ్ యొక్క ప్రస్తుతవ్యవస్థా పద్ధతిని, ఉత్పాదక అవసరాల పంపిణీ మరియు గ్రామాల, ప్రాంతీయ, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలలో వినియోగదారుల సరుకుల సరఫరాగురించి సమీక్షించడానికి గాను ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేయడానికిగాను రాష్ట్రాల సహకార మంత్రుల అఖిల భారత వార్షిక సమావేశం నిర్ణయించినది.

—

బ్రిగేడియర్ దాస్ శవం ఆచూకీ

మంగళవారం అంత్యక్రియలు

శ్రీనగర్, జూన్ 21

బానిహాల్‌కు సత్కారమాన పన్నెండు మైళ్ళ దూరాన కనుగొనబడిన బ్రిగేడియర్ దాస్ శవాన్ని అంత్యక్రియలకై మంగళవారంనాడు ఇక్కడికి తీసుకరాబడనున్నది.

గత ఫిబ్రవరిలో బానిహాల్ వద్ద సంభవించిన ఇల్యూషిన్ విమాన ప్రమాదములో మరణించిన వారిలో బ్రిగేడియర్ దాస్ ఒకరు.

....—

జూన్ 24న సంజీవరెడ్డి రాక

హైదరాబాద్, జూన్ 21

కేంద్ర ఉక్కుకర్మాగారాల శాఖా మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి జూన్ 24వ తేదీన 12 గం॥ కారులో కర్నూలునుండి హైదరాబాదుకు చేరుతారు. ఆ దేరోజు సాయంత్రము 8 గం॥లకు విమానంలో ఢిల్లీ వెళతారు

....—

రాజ్యాంగపు 17వ సవరణ బిల్లు

న్యూఢిల్లీ, జూన్ 21

రాజ్యాంగపు 17వ సవరణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్ర లభించిందని తెలుస్తున్నది.

ఎల్. ఎల్. బి., ఎమ్. ఎస్. సి. పరీక్షా ఫలితాలు

1964 ఏప్రిల్‌లో జరిగిన ఎల్-ఎల్. బి., పీవియస్- పైనలు- పరీక్షా ఫలితాలు దిగువ ఇవ్వబడుతున్నాయి. ఈ దిగువ అభ్యర్థులు ఉత్తీర్ణులయినారు.

ఎల్. ఎల్. బి., ప్రీవియస్

రోల్ నెం: 516 శ్రీ ఎస్. ఎస్. కృష్ణమూర్తి నాయుడు మొదటి డివిజన్‌లో ఉత్తీర్ణులయినారు.

ద్వితీయ శ్రేణి

రోల్ నెం: 29 30 37 43 55 56 65 95 101 8 26 29 39 44 48 49 55 58 223 29 32 42 49 50 52 61 64 72 74 78 85 88 91 92 95 99 308 12 14 20 25 28 29 33 41 43 44 49 63 99 401 3 4 6 9 10 13 18 25 29 30 31 33 38 42 47 53 69 72 73 80 84 85 89 91 503 4 6 7 9 11 17 30 33 34 37 47 64 601 2 4 5 7 8 9.

ఎల్. ఎల్. బి. ఫైనల్

రోల్ నెం: 625 భీమ్‌సేన్‌రావు ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులయినారు.

ద్వితీయ శ్రేణి

రోల్ నెం: 628 35 36 37 40 44 45 47 48 68 99 704 10 14 16 21 26 29 34 36 38 41 51 54 61 62 72 73 74 78 79 80 82 83 85 87 88 90 91 92 93 94 95 96 98 99 800 2 3 5 6 7 8 9 10 12 13 15 18 26 27 28 32 41 42 46.

యమ్. ఎస్. సి, [ప్రీవియస్] కెమిస్ట్రి

రోల్ నెం: 40 41 42 43 44 45 46 47 48 49 52 53 55 56 58 59 63 67 70.

యమ్- యస్. సి. (ప్రీవియస్) కెమిస్ట్రి

మెరిట్ ప్రకారం

ప్రథమ శ్రేణి

రోల్ నెం: 227 228 240 230 243 246 241 244 237 233 231 226 232.

ద్వితీయ శ్రేణి

రోల్ నెం: 229 235 236 242 245.

యమ్. యస్. సి. [ప్రీవియస్] జియాలజి

రోల్ నెం: 163 165 166 170 171 172 173 174 175 176 177 178 180 181 182.

యమ్. ఎ. [పైనల్] లెక్కలు

మెరిట్ ప్రకారం ప్రథమ శ్రేణి

రోల్ నెం: 663 667.

జూన్ 22 నుండి 25 తేదీల వరకు

ఉ॥ 11-30 ప్రత్యేక ఆటలు:

రాణి సంయుక్త

(తెలుగు)

తా: పద్మిని, రాణిగి, యం. జి. రాంచంద్రన్.

కమల్-హైదరాబాద్

ద్వితీయ శ్రేణి

రోల్ నెం: 661 666 669 671.

తృతీయ శ్రేణి

రోల్ నెం: 659 660 664 672.

658 రోల్ నెంబరుగల అభ్యర్థి ఫలితం తర్వాత ప్రకటింప బడుతుంది.

యమ్. యస్. సి. (పైనల్) లెక్కలు

ద్వితీయ శ్రేణి

రోల్ నెం: 270 271 273 275.

రోల్ నెం: 274గలఅభ్యర్థి తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు.

—....

జాతీయ మిల్లింగ్ బోర్డు

బొంబాయి, జూన్ 21

జాతీయ మిల్లింగ్ బోర్డు చైర్మన్ సి-పాచ్-భాషా తమ పదవికి రాజీనామా ఇచ్చారు-వీరు తమరాజీనామా కారణాలు తెలుపలేదు-

42వ వారం: బసంత్ హైదరాబాద్ అంజలి పిక్చర్స్ వారి

అతి రమణీయమైన ప్రేమకథ
అతి మధురమైన గానసుధ...

బసంత్ 2-30, 6-15, 9-30 — **అంజలి** 6-15, 9-30

బసంత్‌లో కీ॥ శే॥ పండిట్ నెహ్రూ అంత్యక్రియలనుండి అస్తి నిమజ్జనవరకు వార్తా చిత్రం చూపబడుచున్నది.

ప్రజాభిమానం చూరగొన్న జానపదగీతం, హృదయంగమమైన సంగీతం, విశ్రాంతిపజేయు రహస్యాన్ని వేళాలుగల అత్యద్భుత కథా చిత్రం.

శ్రీ దేవి ప్రొడక్షన్స్:

దొంగను పట్టిన దొర

తా: బి. సరోజాదేవి, ఎమ్. జి. రామచంద్రన్, ఎస్. వి. రంగారావు, కన్నాంబ, శకుంతల.

నిర్మాత: తోట సుబ్బారావు — దర్శకత్వం: ఎమ్. ఎ. తిరుముగం — సంగీతం: కె. వి. మహాదేవన్

ప్రభాత్ హైదరాబాద్ — **రాజేశ్వర్** సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-00, 9-30

పండిత్ నెహ్రూ చితాభస్మనిమజ్జన దృశ్యాలుగల పూర్తి నిడివి న్యూస్‌రీల్ రాజేశ్వర్ టాకీస్‌లో ప్రదర్శింపబడుతుంది.

పూర్ణా పిక్చర్స్ విడుదల.

4వ సంయుక్త వారము

ఉషాఫిలిమ్స్ సమర్పించు రమణీ పిక్చర్స్ వారి

దొంగనోట్లు

తా: బి. సరోజాదేవి, ఎమ్. జి. రామచంద్రన్, నంబియార్, అశోకన్.

రాహత్ - ముషీరాబాద్

ఆటలు: 6-30, 9-30.

—ఉషా ఫిలిమ్స్ విడుదల

నేటిరాత్రి — నేటిరాత్రి

బృందావన్ పిక్చర్స్:

కైసే కహూం

దర్శకత్వం: ఆత్మారాం — సంగీతం: ఎస్. డి. బర్మన్ — పాటలు: షకీల్

తా: సంధ్యా, విశ్వజిత్, నాజ్, రెహమాన్, మన్‌మోహన్‌కృష్ణ, దుర్గాఖోటె, అసిత్ సేన్, ఓంప్రకాష్.

ప్యాలెస్ హైదరాబాద్ — **మినర్వా** సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

మరియు లిబర్టీ-నాందేడ్ — లక్ష్మి-వరంగల్.

త్వరలో ఇంకా ముఖ్య కేంద్రాలలో

—కపూర్‌చంద్ బ్రదర్స్ లిమిటెడ్.

10వ సంయుక్త వారం:

సురేష్ ప్రొడక్షన్స్ సమర్పించు:

రాముడు - భీముడు

నిర్మాత: డి. రామానాయుడు — దర్శకత్వం: చాణక్య — సంగీతం: పెండ్యాల

తా: ఎన్. టి. రామారావు, జమున, యస్. వి. రంగారావు, రేలంగి, గిరిజ, రమణారెడ్డి, విజయలక్ష్మి, రాజనాల, సూర్యకాంతం.

సాగర్ హైదరాబాద్ — **అలంకార్** సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

సాగర్ టాకీసులో నెహ్రూ చితాభస్మాన్ని దేశమంతటా మరియు కాశ్మీర్, ఢిల్లీ, పంజాబ్, అస్సాం, నేపాల్, గుజరాత్, బెంగాల్, హైదరాబాద్, కేరళ, పాండుచేరి, మైసూర్, లక్నోలలోను మరియు పుణ్యనదులలో నిమజ్జనం చేయడం మరియు చితాభస్మాన్ని వ్యవసాయ క్షేత్రాలు, పర్వతాలపై చల్లిన దృశ్యముల వార్తా చిత్రం చూపబడుచున్నది.

అలంకార్ టాకీసులో శ్రీ నెహ్రూ మరణంపట్ల విదేశీ ప్రముఖులు శ్రద్ధాంజలి అర్పించుట మరియు అంతనగరములలో అస్థికలపాత్ర ఊరేగింపు దృశ్యముల వార్తా చిత్రం చూపబడుచున్నది.

—వాణి రిలీజ్.

మీ శిరోజములకు క్రొత్త శోభ

స్వస్తిక్

పెరఫ్యూమ్డ్ కాస్టర్ ఆయిల్

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్ బొంబాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సాంకేతిక విద్యాశాఖ

ప్రకటన

1964-65 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్స్, మైనింగ్ ఇనిస్టిట్యూషన్స్ మరియు గవర్నమెంట్ సిరమిక్ ఇనిస్టిట్యూట్ గూడూరులో డిప్లమాకోర్సులకు ప్రవేశములు (దరఖాస్తు ఫారములు అందజేయవలసిన ఆఖరు తేది 15-7-1964)

I. ఎ. నివాసము, విద్యాయోగ్యత మరియు ఇతర యోగ్యతలు తృప్తిపరచే అభ్యర్థుల నుండి ఈ శాఖ పరిపాలనా నిర్వహణలో గల ఇనిస్టిట్యూట్లలోని డిప్లమాకోర్సుల మొదటి సంవత్సరంలో ప్రవేశమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఆంధ్రప్రాంతంలో నివాసము గల అభ్యర్థులు ఆంధ్రప్రాంతంలో గల ఇనిస్టిట్యూట్లలో ప్రవేశమునకు అర్హులు. అదేవిధంగా రాష్ట్రంలోని తెలంగాణ ప్రాంతంలో నివాసము గల వారికి ఆయాప్రాంతంలోని ఇనిస్టిట్యూట్స్‌లో ప్రవేశమునకు అర్హులు. కొన్ని విషయములు కొన్ని కోర్సులకు సంబంధించి చేయబడియున్నట్టి కొన్ని నిబంధనలకు తప్ప.

బి. ఆంధ్రప్రాంతమునకు చెంది రాజధానిలో వున్నట్టి ప్రభుత్వాధికారుల కుమారులు, కుమార్తెలు, తెలంగాణ ప్రాంతంలోని పాలిటెక్నిక్ సంస్థలలో ప్రవేశమునకు దరఖాస్తు చేయవచ్చును.

సి. 1-11-1956 తరువాత హైద్రాబాద్ నగరానికివచ్చి స్థిరనివాసం ఏర్పరచుకొన్నట్టి అనధికార్లకు కుమారులు, కుమార్తెలు - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యొక్క తెలంగాణ ప్రాంతములో సెకండరీ స్టేజిలో తమ పాఠశాల విద్య మరియు పి. యు. సి. లేక సమానమైన పరీక్ష లేక హెచ్. ఎస్. సి. (మల్టీపర్పస్) పరీక్షలు ప్యాసయ్యే యెడల ప్రొఫెషనల్ కోర్సులలో ప్రవేశమునకు అర్హతగలదు. ప్రతిభావంతమైన దానిలో అట్టి ప్రవేశములు 1 వ ప్రాంతమునకు లభ్యమయ్యే మొత్తం సీట్లలో 5% కు మించే ఎట్టి పరిస్థితులలోను వుండవు. (తెలంగాణ ప్రాంతము యొక్క నగరముల జోన్.)

డి. పైన పేర్కొన్న బి మరియు సి ప్రవేశములకు బయటివారు తప్ప అట్టి తెలంగాణ ప్రాంతీయ అభ్యర్థులందరు ఆంధ్రప్రాంతములో నిర్వహించుచున్న ఇనిస్టిట్యూషన్లలో ప్రవేశం పొందుటకు ఎన్నికకు ఇతర నమోదులు చేయకుండా సంబంధించిన సంస్థలలో ప్రవేశము పొందవచ్చును. మరియు తెలంగాణకు ఆనుకొనియున్న జిల్లాలలోను.

ఇ. రాష్ట్రం యొక్క ఆంధ్రప్రాంతీయ నివాసులు కానట్టి కేంద్రప్రభుత్వోద్యోగుల ఆంధ్రప్రాంతంలో ఉద్యోగంచేస్తున్న వారి పిల్లలు కేంద్రప్రభుత్వోద్యోగులు పనిచేయుచున్న రాష్ట్రంలోని ఆంధ్రప్రాంతపు జిల్లాలలో నివాసముగా వుండి మరియు మార్పుచేయబడిన ఉత్తర్వులుగల వారి పిల్లలు రిజర్వుచేయబడిన సీట్లకు ప్రవేశముకొఱకు దరఖాస్తు చేయవచ్చును. నిమ్నజాతులు, కొండతరగతులు, శాంతికి స్వర్ణకారుల పిల్లలు లేక జోన్‌కు సంబంధించిన ఇతరులు తగిన వర్గములకు సంబంధించిన అభ్యర్థులతో మెరిట్ పద్ధతిన ప్రవేశమునకు అర్హులు.

పైన పేర్కొన్న I (బి) మరియు I (ఇ) వర్గములకు చెందిన అభ్యర్థులు నేటివిటీ సర్టిఫికెట్లు పంపనవసరంలేదు. అట్టివారు యీ ఇనిస్టిట్యూషన్లలో ప్రవేశము పొందుటకు తమ పిల్లలు దరఖాస్తుచేయు సమయమునకు జిల్లాకు సంబంధించిన ఆఫీసులుగల ప్రాంతంలో ఈ వర్గములకుచెంది పనిచేయుచున్నట్లు అధికార్లనుండి సర్టిఫికెట్ పంపవలెను. కేంద్ర ప్రభుత్వోద్యోగుల పిల్లలకు యిచ్చిన తగ్గింపు తెలంగాణ ప్రాంతంలో సీట్లకు తమ కుమారులు/కుమార్తెలకు ప్రవేశంకొరకు రాష్ట్రంలోని తెలంగాణ ప్రాంతములో పనిచేయుచున్న కేంద్ర ప్రభుత్వ అధికార్లకు యివ్వబడదు.

II. ఎ. ఒక ప్రాంతంలో నివాసంగల అభ్యర్థులు రాష్ట్రంయొక్క ఇతర ప్రాంతములోని ఇనిస్టిట్యూషన్‌లలో కొన్ని కోర్సులకు ప్రవేశమునకు దరఖాస్తు చేయుచున్న దిగువ నడవాహరించిన సీట్ల రిజర్వేషన్ గలదు.

వ.సం.	కోర్సు అండ్ ఇనిస్టిట్యూషన్	రిజర్వు చేయబడిన సీట్ల సంఖ్య
1.	గవర్నమెంట్ సిరమిక్ ఇన్స్టిట్యూట్ గూడూరు.	తెలంగాణ ప్రాంత నివాసులకు పాటరీస్ అండ్ రిఫ్రాక్టరీస్‌లో 4 సీట్లు గ్లాస్ అండ్ ఎనామిల్ కోర్సులలో 3 సీట్లు.
2	గూడూరు, కొత్తగూడెం ప్రభుత్వ మైనింగ్ ఇనిస్టిట్యూట్స్‌లో మైనింగ్ ఇంజనీరింగ్‌లో లైసెన్సియేట్.	తెలంగాణ నివాసపు అభ్యర్థులకు గూడూరు ప్రభుత్వ మైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో 10 సీట్లు మరియు ఆంధ్ర ప్రాంతీయ నివాసపు అభ్యర్థులకు కొత్తగూడెం ప్రభుత్వ మైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో 10 సీట్లు.

II బి. ఇతర రాష్ట్రములకు చెందిన అభ్యర్థులకు గూడూరు ప్రభుత్వ మైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో (3 సం. డిప్లొమా కోర్సు) మైనింగ్ ఇంజనీరింగ్‌లో లైసెన్సియేట్‌లోను మరియు గూడూరు ప్రభుత్వ సిరమిక్ ఇనిస్టిట్యూట్‌లో పాటరీస్ అండ్ రిఫ్రాక్టరీస్ మరియు గ్లాస్ అండ్ ఎనామిల్‌లో దిగువ సీట్లు రిజర్వు చేయబడియున్నవి.

1.	ప్రభుత్వ మైనింగ్ ఇనిస్టిట్యూట్ గూడూరు.	మద్రాసు రాష్ట్రమునకు చెందిన వారికి 6 సీట్లు.
2.	ప్రభుత్వ సిరమిక్స్ ఇనిస్టిట్యూట్ గూడూరు.	ఒరిస్సా రాష్ట్రమునకు చెందిన వారికి 2 సీట్లు, పాటరీస్ అండ్ రిఫ్రాక్టరీస్‌లో ఒకటి గ్లాస్ అండ్ ఎనామిల్‌లో ఒకటి.

III రాష్ట్రంయొక్క రెండు ప్రాంతములు మరియు ఆంధ్ర ప్రాంతములోని 3 జోనులు తెలంగాణ ప్రాంతంలోని 2 జోనులలోని ఇనిస్టిట్యూషన్లలో ప్రవేశమునకు వివిధ రంగులలో దరఖాస్తు ఫారములు ముద్రించబడియున్నవి. పరైన దరఖాస్తు ఫారముల సప్లయి చేయుటకుగాను అభ్యర్థులు తమ రిక్విజేషన్లలో తాము ఏ ప్రాంతంలోని ఏ జోన్‌కు చెందినవారో తెల్పవలెను. అట్టి రిక్విజేషన్‌లు యీ ప్రకటనయొక్క VI ప్యారాలో ప్రకటించిన ప్రకారము సంబంధించిన ప్రిన్సిపాల్‌కు అడ్రసు చేయవలెను. దరఖాస్తుఫారం ఖరీదు 50 న. పైసలు నగదులో ప్రిన్సిపాల్‌కుచెందిన కౌంటర్ వద్ద చెల్లించవలెను. లేదా దరఖాస్తు పొందవలసియున్న ప్రిన్సిపాల్ పేర క్రాస్డు ఇండియన్ పోస్టల్ ఆర్డరుగాని పంపవలెను. మనీఆర్డర్లు పోస్టేజి స్టాంపులు అంగీకరించబడవు. దరఖాస్తుఫారమునకు రిక్విజేషన్ వెంట 9"×4" పైజు కవరుకు 15 న. పై. స్టాంపు అంటించి స్వంత అడ్రసుగల కవరు మరియు పోస్టల్ అధికార్లచే ఇవ్వబడిన 0-50 న పై. క్రాస్డు ఇండియన్ పోస్టల్ ఆర్డరు జతపరుచవలెను. అట్టి క్రాస్డు పోస్టల్ ఆర్డరు 20-6-64 కు ముందు తేది కలిగియుండకూడదు. పైన పేర్కొన్న పద్ధతి ప్రకారం సరైనవి కాని రిక్విజేషన్లు మరియు యీ ప్రకటన VI ప్యారాలో పేర్కొనబడిన ప్రకారం కాక ఇతర అధికార్లకు పంపే యెడల అట్టివి పరిశీలించబడవు. ఒక పర్యాయం చెల్లించిన ఖరీదు ఏ పరిస్థితిలోను వాపసు యివ్వబడదు.

(ii) ప్రతి కోర్సుకు విడిగా దరఖాస్తులు పంపవలెను.

(iii) అభ్యర్థి చెందినట్టి ప్రాంతపు జోన్‌లో ఒక ఇనిస్టిట్యూషన్ కంటె ఎక్కువ వాటిలో పేర్కొన్న కోర్సు ప్రవేశంవున్న ఎడల ఏఅభ్యర్థి ద్వారానైన అట్టి కోర్సుకు ఒక దరఖాస్తు పంపిన చాలును.

IV. ఇనిస్టిట్యూషన్స్ మరియు కోర్సులు

అన్ని కోర్సులు 3 సం॥ గడువు వుండును.

A. ఆంధ్ర ప్రాంతం

1. ఆంధ్ర పాలిటెక్నిక్, కాకినాడ	ఎలక్ట్రికల్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో లైసెన్సియేట్.
2. ప్రభుత్వ పాలిటెక్నిక్, శ్రీకాకుళం	
3. " " విశాఖపట్నం	
4. " " విజయవాడ	ఎ. సివిల్ ఇంజనీరింగ్‌లో, లైసెన్సియేట్.
5. " " గుంటూరు	
6. " " నెల్లూరు	బి. మెకానికల్ ఇంజనీరింగ్‌లో, లైసెన్సియేట్.
7. ఎస్.వి. " " తిరుపతి	
8. " " ప్రొద్దుటూరు	సి. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో, లైసెన్సియేట్.
9. " " అనంతపూర్	
10. " " నంద్యాల	
11. ప్రభుత్వ మైనింగ్ ఇనిస్టిట్యూట్ గూడూర్	మైనింగ్ ఇంజనీరింగ్‌లో, లైసెన్సియేట్.
12. ప్రభుత్వ సిరమిక్ ఇనిస్టిట్యూట్ గూడూరు	ఎ. పాటరీస్ అండ్ రిఫ్రాక్టరీస్ బి. గ్లాస్ అండ్ ఎనామిల్

B. తెలంగాణ ప్రాంతం

1. ప్రభుత్వ పాలిటెక్నిక్ హైదరాబాద్	ఎలక్ట్రికల్ కమ్యూనికేషన్‌లో లైసెన్సియేట్.
2. " " మహబూబ్‌నగర్	ఎ సివిల్ ఇంజనీరింగ్‌లో, లైసెన్సియేట్.
3. " " వరంగల్	
4. " " నిజామాబాద్	బి. మెకానికల్ ఇంజనీరింగ్‌లో, లైసెన్సియేట్.
	సి. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో, లైసెన్సియేట్.
5. ప్రభుత్వ మైనింగ్ ఇనిస్టిట్యూట్, కొత్తగూడెం.	మైనింగ్ ఇంజనీరింగ్‌లో, లైసెన్సియేట్.

V. i ఈ ఇనిస్టిట్యూటషన్లలో అభ్యర్థుల ప్రవేశమునకు ఎన్నికకొరకు దిగువ ప్రకారం ఆంధ్రప్రాంతమును 8 జోనులుగా విభజించబడియున్నది.

1. నార్తరన్ జోన్	శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలు
2. సెంట్రల్ జోన్	మార్పు: పశ్చిమ గోదావరులు, కృష్ణ, గుంటూరు జిల్లాలు.
3. సదరన్ జోన్	అనంతపూర్, చిత్తూరు, కడప, కర్నూలు, నెల్లూరు జిల్లాలు.

ii. రాష్ట్రంలోని తెలంగాణ ప్రాంతమును దిగువ ప్రకారం రెండు జోనులలో విభజించబడియున్నది.

1. నగరముల జోన్	హైదరాబాద్ సికింద్రాబాద్ నగరములతో సహా హైదరాబాద్ జిల్లా.
2. జిల్లాల జోన్	తెలంగాణ ప్రాంతంలోని మిగిలిన 8 జిల్లాలు.

తెలంగాణప్రాంత పూర్తి రెండు జోనులలోని అభ్యర్థులు (నగరములు, జిల్లాలు) రాష్ట్రం యొక్క తెలంగాణ ప్రాంతంలో వున్న పాలిటెక్నిక్ ఇనిస్టిట్యూట్స్ ప్రభుత్వమైనింగ్ ఇనిస్టిట్యూట్ కొత్తగూడెంలో 3 సం॥ డిప్లమా కోర్సులకు ప్రిన్సిపాల్ ప్రభుత్వ పాలిటెక్నిక్, సైఫాబాద్, హైదరాబాద్‌కు దరఖాస్తు పంపవలెను. అదేవిధంగా పూర్తి తెలంగాణ ప్రాంతంలోని అభ్యర్థులు ప్రభుత్వ మైనింగ్ ఇనిస్టిట్యూట్ గూడూరు ప్రభుత్వ సిరమిక్ ఇనిస్టిట్యూట్ గూడూరులలో తమకై రిజర్వుచేయబడిన సీట్ల విషయంలో ప్రిన్సిపాల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ హైదరాబాద్‌కు కూడా దరఖాస్తు పంపవలెను.

VI. నిర్ణీత దరఖాస్తు ఫారములను దిగువ పేర్కొన్న ప్రకారం ప్రిన్సిపాల్స్ నుండి పొంది పూర్తిచేసి రిజిష్టర్ పోస్టుద్వారా కాని లేదా వ్యక్తిగతంగా కాని దరఖాస్తు పొందిన ప్రిన్సిపాల్‌కే 15-7-64 సా॥ 5-0 గం॥ లోపు పంపవలెను.

1. రాష్ట్రంయొక్క ఆంధ్ర ప్రాంతంలో పాలిటెక్నిక్ సీట్లకు దరఖాస్తులు.

నార్తరన్ జోన్:

(ఎ) ప్రిన్సిపాల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ విశాఖపట్నం:

నార్తరన్ జోన్ నివాసులకు గూడూరు ప్రభుత్వ సిరమిక్ ఇనిస్టిట్యూట్ లోని కోర్సులకు మరియు మైనింగ్ ఇంజనీరింగ్‌లో లైసెన్సియేట్‌కు తప్ప మిగతా అన్నికోర్సులకు.

సెంట్రల్ జోన్:

(బి) ప్రిన్సిపాల్ ఆంధ్ర పాలిటెక్నిక్, కాకినాడ:

సెంట్రల్ జోన్ నివాసులు గూడూరు ప్రభుత్వ సిరమిక్ ఇనిస్టిట్యూట్‌లోని కోర్సులకు మరియు మైనింగ్ ఇంజనీరింగ్‌లో లైసెన్సియేట్‌కు తప్ప మిగతా అన్నికోర్సులకు.

నోట్:- ఆంధ్ర పాలిటెక్నిక్, కాకినాడ, ప్రభుత్వ పాలిటెక్నిక్ హైదరాబాద్‌లలో ఎల్. సి. ఇ. ఎల్, ఎమ్. ఇ. ఎల్. ఇ. ఇ. లలో 3 సం॥ డిప్లమాకోర్సులకు ప్రవేశంలేదు.

సదరన్ జోన్:

(సి) ప్రిన్సిపాల్ ఎస్. వి. ప్రభుత్వ పాలిటెక్నిక్, తిరుపతి:

సదరన్ జోన్ నివాసులకు గూడూరు ప్రభుత్వ సిరమిక్ ఇనిస్టిట్యూట్ లోని అన్ని కోర్సులకు మరియు మైనింగ్ ఇంజనీరింగ్‌లో లైసెన్సియేట్ కొరకు తప్ప మిగతా అన్ని కోర్సులకు.

2. రాష్ట్రంయొక్క తెలంగాణ ప్రాంతంలోని పాలిటెక్నిక్స్ మరియు కొత్తగూడెం మైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో సీట్లకు దరఖాస్తులు.

ప్రిన్సిపాల్, ప్రభుత్వ పాలిటెక్నిక్, హైదరాబాద్:

రాష్ట్రంయొక్క తెలంగాణ ప్రాంతపు జిల్లాల జోన్ తోసహా నగరముల నివాసులైన అభ్యర్థులకు ప్రభుత్వ మైనింగ్ ఇనిస్టిట్యూట్, గూడూరు ప్రభుత్వ సిరమిక్ ఇనిస్టిట్యూట్ గూడూరులలో రిజర్వు సీట్లతోసహా అన్ని కోర్సులకు.

3. గూడూరు ప్రభుత్వ మైనింగ్ ఇనిస్టిట్యూట్‌లోను మరియు గూడూరు సిరమిక్ ఇనిస్టిట్యూటులోని కోర్సులకు దరఖాస్తులు.

ప్రిన్సిపాల్ మైనింగ్ ఇనిస్టిట్యూట్, గూడూరు:

అభ్యర్థులకు చెందిన జోన్ లేక వర్గమునకు సంబంధం లేకుండా రాష్ట్రం యొక్క ఆంధ్ర ప్రాంతంలో యోగ్యులైన అభ్యర్థులనుండి ప్రభుత్వ సిరమిక్ ఇనిస్టిట్యూట్‌లోని కోర్సులకు మైనింగ్ ఇంజనీరింగ్‌లో లైసెన్సియేట్‌కు ప్రవేశము.

VII ప్రవేశమునకు విద్యాయోగ్యతలు:

(1) ఎల్. సి. ఇ., ఎల్. ఎమ్. ఇ., ఎల్. ఇ. ఇ. ఎలక్ట్రికల్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ లేక లైసెన్సియేట్ మైనింగ్ ఇంజనీరింగ్‌లో ప్రవేశం పొందదలచిన రాష్ట్ర ఆంధ్రప్రాంతం లేక తెలంగాణ ప్రాంత అభ్యర్థులు దిగువ నడవాహరించిన ఏ ఒకటి లేక యితర విద్యాయోగ్యతలు కలిగి యుండవలెను:-

(ఎ) ప్రి-టెక్నాలజికల్ ఎన్నికకు కలిగియున్న ఎస్. ఎస్. ఎల్. సి. లో ప్యాసు లేక యూనివర్సిటీ కోర్సుల అధ్యయనానికి ప్రవేశార్హతతో విద్యా కోర్సు లేక 1951 లో ప్యాసయిన వారి విషయములో పబ్లిక్ సర్వీసు లేక సమానమైన పరీక్ష.

లేక

(బి) యూనివర్సిటీ కోర్సు అధ్యయనానికి ప్రవేశార్హతతో ప్రిఫిరకేటెడ్ క్రింద ఇంజనీరింగ్‌లో కంపోజిట్ గణితములు లేక ప్రి-టెక్నాలజికల్ కోర్సులో విద్యాకోర్సుకు యెన్నిక కలిగియున్న ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసు లేక 1952 మరియు తరువాత ప్యాసయిన వారి విషయములో పబ్లిక్ సర్వీసు లేక దానికి సమానమైన పరీక్ష.

లేక

(సి) పబ్లిక్ సర్వీసుకు అర్హతతో సామాన్య గణితంతో విద్యాకోర్సు లేక ప్రి-టెక్నాలజికల్ కోర్సు ఎన్నికయిన ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష ప్యాసు గుర్తింపబడిన యూనివర్సిటీ ఇంటర్ మీడియట్ పరీక్ష పార్టు III (గణితము, ఫిజిక్స్, కెమిస్ట్రీ)లలో ప్యాసు లేక గుర్తింపబడిన యూనివర్సిటీయొక్క ప్రి-యూనివర్సిటీ కోర్సు గణితము, ఫిజికల్ సైన్సులలో ప్యాసు లేక ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష కంపోజిట్ గణితములో విడిగా ప్యాసగుట.

లేక

(డి) గణితం ఐచ్ఛిక సబ్జెక్టుగా మెట్రిక్యులేషన్ లేక హెచ్. ఎస్. సి. లేక హెచ్. ఎస్. సి. (టెక్నికల్) లేక సమానమైన పరీక్ష.

లేక

(ఇ) యూనివర్సిటీ కోర్సుల అధ్యయనమునకు లేక పబ్లిక్ సర్వీసు లేక సమానమైన వాటిలో ప్రవేశమునకు అర్హతతో ఇంజనీరింగ్ సబ్జెక్టులు లేక గణితము సైన్సు గ్రూపులతో విద్యాకోర్సుకు యెన్నికయిన్నట్టి మల్టీపర్పస్ స్కూల్ యొక్క (12వ తరగతి పరీక్ష) హాయ్యర్ సెకండరీ సర్టిఫికెట్ పరీక్ష ప్యాసు.

(2) పైన పేర్కొన్న అన్ని కోర్సులకు ప్రభుత్వ జూనియర్ టెక్నికల్ స్కూల్ తుది సంవత్సరం సర్టిఫికెట్ పరీక్ష ప్యాసయివున్న రాష్ట్రంలోని ఆంధ్ర ప్రాంతం, తెలంగాణ ప్రాంతములలోని అభ్యర్థులందరికి అర్హత గలదు.

(3) గూడూరు ప్రభుత్వ సిరమిక్ ఇనిస్టిట్యూట్‌లో ప్రవేశం పొందదలచిన రాష్ట్రపు తెలంగాణ ప్రాంతం, ఆంధ్ర ప్రాంతపు అభ్యర్థులందరు దిగువ యోగ్యతలు కలిగియుండవలెను.

యూనివర్సిటీ కోర్సుల అధ్యయనము లేక పబ్లిక్ సర్వీసుకు అర్హతతో ఎస్. ఎస్. ఎల్. సి. / మెట్రిక్యులేషన్ / హెచ్. ఎస్. సి.) మల్టీ పర్పస్ స్కూళ్ళ 12వ తరగతి లేక సమానమైన పరీక్ష ప్యాసు.

(4) ఒకే పర్యాయంలో యోగ్యతా పరీక్ష ప్యాసయిన అభ్యర్థులు మాత్రమే ప్రవేశమునకు దరఖాస్తు చేయుటకు అర్హులు. ఒకే పర్యాయములో యోగ్యతా పరీక్షను ప్యాసయ్యే యీ నిబంధన అన్ని సబ్జెక్టులు, గ్రూపులు కలసి ఒకే పర్యాయము ప్యాసగుటకు అన్వయించుతుంది. అప్పుడు అభ్యర్థులు మొదటి పర్యాయంలోనే యోగ్యతా పరీక్షను ప్యాసవవలసిన అవసరం వుండదు. ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష ప్యాసైన అభ్యర్థులు, ఇంటర్ మీడియెట్‌లో పేర్కొన్న కొన్ని సబ్జెక్టులు లేక పి. యు. సి. పరీక్ష లేక కాంపోజిట్ గణితములను విడిగా ప్యాసయిన వారు కూడా ఎస్. ఎస్. ఎల్. సి. బేసిక్ పరీక్షను ఒక పర్యాయంలో ప్యాసయి వుండవలెను.

(5) ఎ. ప్యాసయిన యోగ్యతా పరీక్షలో గణితములు (ఎలిమెంటరీ, ఐచ్ఛికములు), జనరల్ సైన్సు మరియు సోషల్ స్టడీస్ సబ్జెక్టులలో మొత్తం మార్కులలో 45% తక్కువ పొందిన తెలంగాణ ప్రాంతీయ అభ్యర్థులు దరఖాస్తు చేయుటకు అర్హులుకారు. అయితే నిమ్నజాతులు, కొండతరగతులకు యీ పరిమితిని 35 శాతం తగ్గించవచ్చును. ఈ పరిమితి రాష్ట్రంయొక్క ఆంధ్ర ప్రాంతీయులకు దిగువ ప్రకారం వుండును.

నిమ్నజాతులు/కొండ తరగతులు	40 శాతం
ఇతరులకు	45 శాతం

బి. తుది సంవత్సరం జూనియర్ టెక్నికల్ స్కూల్ సర్టిఫికెట్ పరీక్ష ప్యాసయిన ఆంధ్ర, తెలంగాణ ప్రాంతీయ అభ్యర్థులు అన్ని సబ్జెక్టులలో అగ్రిగేట్ మార్కులు 45 శాతం తక్కువ పొందియున్నవారు దరఖాస్తులు పంపవనవసరంలేదు. అయితే నిమ్నజాతులు, కొండతరగతులకు ఈ పరిమితి 40 శాతం తగ్గించబడును.

(6) ఉన్నత యోగ్యతలు గలిగిన అభ్యర్థులకు ప్రాముఖ్యము.

పైప్రయారికేటెడ్ కోర్సులలో ఇంజనీరింగ్ సబ్జెక్టులతో ఎల్. ఎస్. ఎల్. సి. ప్యాసు లేక ఇంజనీరింగ్ సబ్జెక్టులతో హెచ్. ఎస్. సి. (టెక్నికల్) పరీక్ష లేక హాయ్యర్ సెకండరీ సర్టిఫికెట్ పరీక్ష (మల్టీపర్పస్ స్కూల్స్ 12వ తరగతి పరీక్ష) అభ్యర్థులకు ఏ కోర్సులలోనైన ప్రవేశమునకు ఎన్నికలో కొంత ప్రాముఖ్యం యిస్తుంది.

(7) గూడూరు ప్రభుత్వ సిరమిక్ ఇనిస్టిట్యూట్‌లో ప్రవేశమునకు ఎన్నిక జరుపుటలో ఇతర యోగ్యతలన్నియు మామూలే, సిరమిక్ ఫ్యాక్టరీలచే సిఫారసు చేయబడిన వారికి ప్రాముఖ్యం గలదు.

(8) i. నిమ్నజాతులకు 14 శాతం, కొండతరగతులకు 8 శాతం ప్రత్యేకమైన రిజర్వేషన్‌లో నిమ్నజాతులు, కొండతరగతులకు 17 శాతం సీట్లు రిజర్వు చేయబడినవి. నిమ్నజాతులకు రిజర్వు చేయబడిన సీట్లు పూర్తి కాని యెడల, కొండతరగతుల వారిచే పూర్తిచేయుట, కొండతరగతుల సీట్లు నిమ్నజాతుల వారిచే కాని అంతర్ మార్పునకు చేయవచ్చును.

వన్య ప్రాంతములలో నివాసంగల కొండకాపులు, కొండరెడ్లు, నిమ్నజాతులుగా పేర్కొన్న ప్రకారం కొండకాపులు, కొండరెడ్లను తలచబడును.

ii. అదే విధంగా సంబంధించినంత వరకు సాక్ష్యాధారంపైన కాంతికి స్వర్ణకారుల పిల్లలకు లభ్యమయ్యే సీట్లలో 8 శాతం రిజర్వు చేయబడినవి.

iii. ఇనిస్టిట్యూషన్లలో ప్రవేశమునకు కోరబడిన కనీస విద్యాయోగ్యతలచే తృప్తి తరచే యెడల దిగువ వర్గముల వారికి రిజర్వు చేయబడిన మొత్తం సంఖ్యలో 5 శాతం గరిష్ఠ పరిమితి సీట్లు రిజర్వు చేయబడును.

ఎ. ఎస్. సి. సి. మరియు ఎ. సి. సి. లలో బాలుర విషయంలో "బి" "ఎ 1" లేక ఎ 2 సర్టిఫికెట్లు, బాలికల విషయంలో జి లేక జె 1 లేక జె 2 సర్టిఫికెట్లు వుండవలెను.

బి. రాష్ట్రంచేత, లేక యూనివర్సిటీ ద్వారా స్పోర్ట్స్, గేమ్సు, ఇతర వ్యాసంగములలో (వక్తృత్వము, వ్యాసము, చర్చించుట, లలితకళలు, యూనివర్సిటీచే పేర్కొనబడినవి) అభ్యర్థులు మరియు

సి. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్ పొందిన విద్యార్థులు.

iv. మిగతా సీట్లు నిమ్నజాతులు / కొండ తరగతులు, నిరుద్యోగ స్వర్ణకారుల పిల్లలతోసహా అన్ని వర్గములకు చెందిన అభ్యర్థులకు లభించును.

v. అట్టి వారికై రిజర్వు చేయబడిన సీట్లకు యోగ్యులైన అభ్యర్థులు రానియెడల ఇతర వర్గముల అభ్యర్థులచే ఆ సీట్లు పూరించబడును.

VIII. 1. ఆంధ్ర పాలిటెక్నిక్ కాకినాడ, 2. ప్రభుత్వ పాలిటెక్నిక్ హైదరాబాద్ నందు (ఆటో మొబైల్ నిర్వహణలో ప్రత్యేకతతో) సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్ మరియు మెకానికల్‌లో టెక్నిషియన్లకు రెండు సంవత్సరముల డిప్లమా కోర్సు యొక్క మొదటి సంవత్సరంలో ప్రవేశమునకు రాష్ట్రం యొక్క ఆంధ్ర, తెలంగాణ ప్రాంతముల అర్హతగల అభ్యర్థులనుండి కూడా దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తు ఫారములు పొంది సంబంధించిన పాలిటెక్నిక్స్ ప్రిన్సిపాల్స్‌కు (దరఖాస్తుఫారములు పంపే ఆఖరు తేది 15-7-64) అందజేయవలెను.

అర్హత:

దిగువ ఎన్నికలలో పి. యు. సి. లేక హెచ్. ఎస్. సి. (మల్టీపర్పస్) లేక ఇంటర్ మీడియెట్ లేక సీనియర్ కేంబిడ్జిల ప్రవేశానికి అర్హతకు కనీస విద్యాయోగ్యతలు మరియు ప్యారా II (ఎ) అండ్ (బి) లలో చూపబడిన సీట్ల రిజర్వేషన్ మినహా రెండు సంవత్సరముల డిప్లొమా కోర్సులకు 3 సంవత్సరముల డిప్లొమా కోర్సు ప్రవేశమునకుగల ఇతర అన్ని నిబంధనలు వర్తించును.

i. గణితములు, ఫిజికల్ సైన్సులలో గుర్తించబడిన యూనివర్సిటీ యొక్క ప్రియూనివర్సిటీ కోర్సులో ప్యాసు.

ii. గణితములు, ఫిజికల్ సైన్సులలో ఐచ్ఛిక సబ్జెక్టులుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంయొక్క హాయ్యర్ సెకండరీ సర్టిఫికెట్ (మల్టీపర్పస్) పరీక్షలో ప్యాసు.

(బి) విడిసబ్జెక్టుగా గణితంతోసహా సోషల్ స్టడీస్‌కు అదనముగా "ఎలక్టివ్"క్రింద ఒక సబ్జెక్టుగా మాత్రమే మరియు మరో రెండు ఇంజనీరింగ్ సబ్జెక్టులుగా (అప్లయిడ్ గణితము, సైన్సు) తీసుకొన్న అభ్యర్థులు మరియు

(బి) కొన్ని ఇంజనీరింగ్ సబ్జెక్టులకు అదనముగా రెండు విడి సబ్జెక్టులుగా గణితం ఇంజనీరింగ్ మరియు సైన్స ఇంజనీరింగ్ తీసుకొన్న అభ్యర్థులు ప్రవేశమునకు అర్హులు.

లేక

(సి) గణితములు, ఫిజిక్స్, కెమిస్ట్రీ 3 ఐచ్ఛికములలో గ్రేడ్స్‌తో సీనియర్ కేంబిడ్జి పరీక్ష సర్టిఫికెట్,

లేక

(డి) పార్టు III క్రింద గణితములు, ఫిజిక్స్, కెమిస్ట్రీలలో గుర్తించబడిన ఏ యూనివర్సిటీ యొక్క ఇంటర్ మీడియట్ పరీక్షలో ప్యాసు.

లేక

iii. గణితములు, ఫిజికల్ సైన్సులతో సమానమైన ఏ యితర పరీక్ష.

IX. వయః పరిమితులు:

ప్రభుత్వ పాలిటెక్నిక్స్‌లో 2 సం. లేక 3 సం. డిప్లొమా కోర్సులకు మరియు ప్రభుత్వ సిరమిక్ ఇనిస్టిట్యూట్‌లో ప్రవేశము పొందదలచిన అభ్యర్థులు ప్రవేశం పొందినట్టి సంవత్సరము జులై 1వ తేదికి 15 సం. పూర్తిచేసి, 21 సం. పూర్తి కాని వయస్సుండవలెను. మైనింగ్ ఇనిస్టిట్యూట్స్‌లో ప్రవేశము పొందదలచిన అభ్యర్థులు ప్రవేశం పొందిన సంవత్సరం జులై 1వ తేదికి 17 సం. పూర్తిచేసియు 21 సం. పూర్తి కానట్టి వయస్సు వుండవలెను. నిమ్నజాతులు, కొండతరగతులకు చెందిన అభ్యర్థులకు 3 సం. గరిష్ఠ వయఃపరిమితి సడలించబడును. ఏ పరిస్థితిలోను కనీస వయఃపరిమితిలో సడలింపు వుండదు

X. పైన పేర్కొనబడిన ప్రకారము నిర్ణీత ఫారములలోకాక యితర విధంగా దరఖాస్తులు తయారు చేసిన పైన పేర్కొనబడిన ప్రకారం కాక ఇతర విధంగా వేరే అధికార్లకు అడ్రసుచేసిన గడువు తరువాత పంపే దరఖాస్తులు, అసంపూర్తి దరఖాస్తులు పరిశీలించబడక ఏ విధంగాను తెలియతేయక నిరాకరించబడును.

XI. అన్ని సంస్థలోను అన్ని కోర్సులలో ప్రవేశానికి మహిళలు కూడా అర్హులే. ఇతర యోగ్యతలు మామూలే.

కేంద్ర ప్రభుత్వోద్యోగేతర పిల్లల విధంగానే మెరిట్ పద్ధతిపైన జవాన్ల పిల్లలకు (రక్షణ సైనికులు) ప్రవేశం వుండును.

XII. కొత్తగూడెం మైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో హాస్టల్ సౌకర్యములు గలవు. ఇతర వివరములకు సంబంధించిన ప్రిన్సిపాల్స్‌తో సంప్రదించవలెను.

XIII. ఎన్నిక మరియు ప్రవేశమునకు సంబంధించి ఏ అధికారితోనయిన సిఫారసు తెచ్చేయెడల అట్టి అభ్యర్థుల దరఖాస్తులు పూర్తిగా నిరాకరించబడును.

హైదర్‌గూడ
హైదరాబాద్-(5)

సాంకేతిక విద్యాశాఖాధికారి.

కైరాన్‌ను కాంగ్రెసునుండి బహిష్కరించాలని 40 మంది శాసన స